కర్నూలు | నంద్యాల
వార్త
3 మే, 2023 బుధవారం పేజీలు 4

# జగనన్న లేఅవుట్‌లలో మౌలిక వసతులు కల్పించండి

## - ఈనెల 15 లోపు పూర్తిస్థాయిలో తయారు కావాలి : జిల్లా కలెక్టరు



**నంద్యాల, మే 2, ప్రభాతవార్త:** నిరుపేదలందరికి ఇళ్ళ పథకం కింద జగనన్న లేఅవుట్‌లలో పూర్తి అయిన గృహాలకు విద్యుత్ కనెక్షన్లు, తాగునీటి సరఫరా, మౌలిక సదుపాయాలు కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ హౌసింగ్ ఇంజనీర్లను ఆదేశించారు. మంగళ వారం కలెక్టరేట్‌లోని సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. హౌసింగ్ పిడి రామ శేషు, డిఇ మాధవరావు, జడ్పీ డిప్యూటి సిఇఒ సుబ్బారెడ్డి, డిఆర్‌డిఏ పిడి శ్రీధర్‌రెడ్డి, ఆర్‌డ బ్ల్యుఎస్ ఎస్ఈ మనోహర్, నియోజకవర్గ స్పెషల్ అధికారులు, ఎంపిడిఓలు, తహశీల్దా ర్లు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జగనన్న కాలనీలో పూర్తి అయిన గృహాలకు అన్ని మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఈనెల 15లోపు గృహాలన్ని పూర్తిస్థాయిలో పూర్తిచేయాలని, బెస్‌మెంట్‌స్థా యిలో వున్న గృహాలన్ని పూర్తిస్థాయిలో సాధించాలన్నారు. మెటిరియల్ కొరత లేదని పూర్తియిన గృహాలకు బిల్లులు అప్లోడ్ చేయాలని సూచించారు. 13 లేఅవుట్‌లలో పెండింగ్‌లో ఉన్న 1300 ఎలక్ట్రికల్ పోల్స్, విద్యుత్ వైరింగ్ పనులు వారంలో పూర్తిచేయాలన్నారు. 66 లేఅవుట్‌లకు ట్యాబ్ కనెక్షన్లు ఇవ్వాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆదుశించారు. మిడుతూరు, గోస్పాడు ఇతర మండలాల్లో కాలనీల్లో భూసేకరణ చేసి గృహనిర్మాణాలు చేపట్టకపోవడంపై కారణాలు విశ్లేషించారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగానికి బాధ్యులు ఏవరని కలెక్టరు అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత తహాశీల్దార్‌లకు షోకాజ్ నోటీసులు జారీచేయాలని ఆదేశించారు. సచివాలయ సిబ్బందికూడ గృహనిర్మాణాల లక్ష్యాలను సాధించాలన్నారు. ఈకేవైసీ దిగువ నుంచి రెండవస్థానంలో ఉన్నామని త్వరగా పూర్తిచే యాలన్నారు. సమావేశంలో అన్ని మండలాల తహాశీల్దార్‌లు ఎంపిడిఓలు, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

# "వార్తా" విలేఖరికి.. రాష్ట్ర స్థాయి అవార్డు

**: జర్నలిస్ట్ కొమ్ము రామన్నకు బహుముఖ ప్రజ్ఞాశాలి అవార్డును అందించిన మాజీ ఉపర్రాష్ట్రపతి**
**: వార్తా కుటుంబంతో పాటు జర్నలిస్టు సహచరుల ప్రశంసలు**

**కర్నూలు, మే 2, ప్రభాతవార్త :** వృత్తి ఏదైనా చిత్తశుద్ధి ఉంటే ప్రత్యేక గుర్తింపు పొందగలరని వార్త దినపత్రిక జర్నలిస్ట్ కొమ్ము రామన్న మరోసారి నిరూపించారు. మండల స్థాయి విలేకరిగా ఉన్న ఆయన ప్రతిభ పాటవాలకు రాష్ట్రస్థాయి గుర్తింపు వచ్చింది. ఆ మేరకు మంగళ వారం భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆయనకు బహుముఖ ప్రజ్ఞాశాలి అవార్డు ను ప్రధానం చేశారు. ఆయనకు అవార్డు రావడం పట్ల వార్త దినపత్రిక కుటుంబంతో పాటు సహచర జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. ఒక స్వచ్ఛంధ సంస్థ రాష్ట్ర స్థాయిలో విలేకరులను ఎంపిక చేసింది. అందులో రామన్న సేవలకు గుర్తింపు లభించింది. మాజీ ఉప రాష్ట్రపతి చేతులు మీదుగా గుంటూరు లో జరిగిన ఒక కార్యక్రమంలో మంగళ వారం నాడు బహుముఖ ప్రజ్ఞశాలి అవార్డును ఆయనకు అందించారు. కోసిగి జర్నలిస్ట్ కొమ్ము రామన్న ను పలువురు జిల్లా జర్నలిస్టులు, పలువురు ప్రజాప్రతినిధులు అభినందించడం జరిగింది. ప్రతి సంవత్సరం తెలుగు ఉభయ రాష్ట్రంల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు వారి ప్రతిభ ఆధారంగా తెలుగు జర్నలిస్టుల సంఘం ఇస్తున్న ఉగాది పురస్కరల్లో భాగంగా రామన్నకు బహుముఖ ప్రజ్ఞ శాలి అవార్డు దక్కింది.

2లో



# సమస్యల వలయంలో అన్నదాత..!

- అధిక ధరల ఎరువులతో పెట్టుబడి వ్యయం పెంపు
- నకిలీ విత్తనాలతో దిగుబడి అయోమయం
- అకాల వర్షానికి భారీగా పంటనష్టం
- సరైన మద్దతు ధర ఉంటుందో లేదో ?





**రైతే రాజు,జై కిసాన్,రైతు దేశానికి వెన్నుముక,రైతు దేశానికి అన్నదాత,రైతు క్షేమమే దేశ క్షేమమని అంటుంటారు.కాని ఆ రైతు ఇప్పుడు సమస్యల వలయాలల్లో చిక్కుకున్నారు.రైతులు అన్ని విధాలుగా మోసపోతున్నారు.రైతులు అన్ని విధాలుగా నష్టపోతున్నారు.రైతు విత్తనాలు కొని పంటవేసి పంటను కోసి ఆ పంటను అమ్మేసరికి చివరకు రైతులకు అప్పలే మిగులుతున్నాయి.రైతు వ్యాపారులచేత,దళారులచేత మోసగింపబడి వస్తున్నారు.ఒకపక్క ఎరువుల దుకాణదారులు ఎరువులను అధిక ధరలకు అమ్మి వ్యవసాయ వ్యయాన్ని పెంచుతున్నారు.మరోపక్క నకిలీ విత్తనాల వల్ల పంట దిగుబడి ఎప్పడు వస్తుందో తెలియని అయోమయంలో ఉన్నారు.ఇంకోపక్క అకాల వర్షాలు కురవడంతో పంటలు నేలరాలి అపార పంటనష్టం ఏర్పడింది.ఇలా రైతులు అన్ని విధాలుగా నష్టపోయారు.అవుకు మండలంలోని రైతులు రబీ సీజన్‌లో 5234 ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేశారు.ఇందులో అధికంగా 2212 ఎకరాల్లో వరి,2488 ఎకరాల్లో జొన్న,570ఎకరాల్లో మిరప,668 ఎకరాల్లో మినుము,అలాగే పొగాకు,వేరుశనగ,కుసుమ ఇలా వివిధ రకాల పంటలను రైతులు సాగు చేశారు.కాని అకాల వర్షంతో రైతులకు తీవ్రంగా నష్టం ఏర్పడింది.**

• వివరాలు 2లో

**అవుకు,మే2,ప్రభాతవార్త:** అవుకు మండలంలోని రైతులు ఒక ఎకరాకు వ్యవసాయం చేయడానికి రూ.30వేల నుండి రూ.40వేల వరకు పెట్టుబడి ఖర్చు వస్తుందని ప్రభుత్వం రైతుభరోసా పథకం ద్వారా సంవత్సరానికి రూ.13,500 మాత్రమే అది కూడా ఖరీఫ్,రబీ సీజన్‌లకు పెట్టుబడి వ్యయాన్ని అందిస్తుంది. ప్రతి రైతుకు ఒక్క రబీ సీజన్‌కే ఎకరాకు రూ.30వేల నుండి రూ.40వేలు ఖర్చు అవుతుందని ప్రభుత్వం అందించే సహాయం రైతులకు సరిపోకపోవడంతో రైతులు తమ పట్టాపాసుబుక్‌లు,బంగారం మరియు తమ వద్ద ఉన్న ఆస్తులను బ్యాంకుల్లోగాని వడ్డీ వ్యాపారస్తుల వద్ద తాకట్టుపెట్టి వడ్డీకి అప్పులు తెచ్చుంకుంటున్నారు.రైతులు అన్ని విధాలుగా మోసగింపబడడం వల్ల రైతులకు ఎలాంటి లాభం రాకపోవడంతోపాటు అప్పులు మిగులుతున్నాయి.దీంతో రైతులు చేసిన అప్పులను తీర్చలేక తమ ఆస్తులను కోల్పోతుండగా మరికొంత మంది రైతులు అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.నకిలీ విత్తనాలతో పంటవేసి ఆ పంటలకు అధిక ధరలతో ఎరువులను కొని వ్యవసాయం చేస్తుండగా నకిలీ విత్తనాల వల్ల పంట దిగుబడి ఎప్పుడు వస్తుందో తెలియక రైతులు

# తాను ఎమ్మెల్యే అయితే.. సమస్యలు పరిష్కరిస్తా



**కర్నూలు న్యూసిటి, మే 2, ప్రభాతవార్త:** తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలకు సమస్యలు లేకుండా పాలన సాగిస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ టిజి భరత్ అన్నారు. నగరంలోని నాల్గవ వార్డులో ఆయన వార్డు పర్యటన చేపట్టారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి బాగోగులు తెలుసుకుంటున్నారు. ఈసందర భంగా ప్రజలు టిజి భరత్‌కు సమస్యలు మొరపెట్టుకున్నారు. డ్రైనేజి సమస్య, పెన్షన్లు విద్యుత్ స్థంబాలకు కరెంటుషాక్ తగులుతుందని చెప్పారు. ఈసందర భంగా టిజి భరత్ వారితో మాట్లాడుతూ నగరంలోని చాల వార్డులో సమస్యలు ఉన్నాయని చెప్పారు. ప్రజలను పాలించే నాయకుడు కరెక్టుగా లేకపోతే సమస్యలే మిగులుతా యన్నారు. వచ్చే ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ప్రజాసమస్యలను పరిష్కరిం చడంతో పాటు స్థానికంగా పరిశ్రమలు తీసుకవచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని తెలిపారు. వార్డు పర్యటన చేపట్టిన టిజి భరత్‌కు స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. మహిళలు, వృద్దులు, యువత ఆయనత అప్యాయంగా మాట్లాడు తూ వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని చెప్పారు. ఈకార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ ఊట్ల రమేష్,టిడిపి నేతలు పాల్గొన్నారు.

# నూజాత ఇంట్లో ఏసీబి సోదాలు..!

**: జిల్లా కో ఆపరేషన్‌శాఖ సహామ రిజిస్ట్రార్...**
**: రూ.8.21 లక్షల నగదు 300 గ్రాముల బంగారం స్వాధీనం..**
**: శివనారాయణ స్వామి ఎబిసి డిఎస్పీ..**

**కర్నూలు క్రైమ్,మే,02,ప్రభాతవార్త :** కర్నూలు నగరంలోని శ్రీరామ్ నగర్ నాగులకట్ట ప్రాంతంలోని కర్నూలు జిల్లా కోఆపరేటివ్ డిపాం ట్‌మెంటు సహాయ రిజిస్ట్రార్ పి సుజాత స్వగృహంలో మంగళవారం ఎసిబి అధికారులు సోదాలు నిర్వహ్వం చారు.ఈ సందర్భంగా ఎసిబి డిఎస్పీ శివనారాయణ స్వామి మాట్లాడుతూ ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయనే ఆరోపణలపై ఉదయం 1-00 నుంచి సోదాలు కొనసాగించినట్లు పేర్కొన్నారు.కర్నూలులో 7 ప్రదేశాలలో జిరిపిన సోదాల్లో రూ.8.21 లక్షలు నగదు 30తూలాలు బంగారం స్వాధీనం చేసుకున్నటుల చెప్పారు.అదేవిధంగా ఈ సోదాల్లో 4 ఇళ్ళు 8 స్థలాలు గుర్తించడం జరిగిందన్నారు.అయితే ఇంకా పూర్తి విచరాణ చేయాల్సి ఉందని డిఎస్పీ తెలిపారు.

# హెచ్ కైరవాడిలో నారా లోకేశ్‌కు ఘనస్వాగతం

**గోనెగండ్ల మే 2 ప్రభాతవార్త :** మండల పరిధిలోని హెచ్ కైరవాడిలో యువగళం పాదయాత్ర సందర్భంగా మంగళవారం ఉదయం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ వచ్చారు.దీంతో గ్రామ శివార్లలో ఉన్న దర్గా దగ్గర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున్న మేళ తాళాలు తప్పెట్లతో ఘన స్వాగతం పలికారు.అలాగే మహిళలు హరతులు ఇచ్చి ఆహ్వానించారు.చిన్న పెద్ద,యువతి, యువకులు, అనే తేడా లేకుండా పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.



# తాగునీటి సమస్యపై.. అప్రమత్తంగా ఉండండి

**- జిల్లా ఇంఛార్జి మంత్రి బుగ్గన**







**కర్నూలు, మే 02 ప్రభాతవార్త:** జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి,జిల్లా ఇంఛార్జి మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ ఆదేశించారు.మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆర్థిక, ప్రణాళిక, శాసనసభ వ్యవహారాల, వాణిజ్య పన్నులు, నైపుణ్య శిక్షణ శాఖా మంత్రి, జిల్లా ఇంఛార్జి మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ అధ్యక్షతన గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు, త్రాగునీరు, గృహ నిర్మాణాలు, వ్యవసాయం, ఇరిగేషన్ అంశాలపై జిల్లా రివ్యూ కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం,జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి, బి.టి.నాయుడు, పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, కర్నూలు శాసనసభ్యులు హఫీజ్ ఖాన్, ఎమ్మిగనూరు శాసనసభ్యులు చెన్నకేశవ రెడ్డి,పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి, కోడుమూరు ఎమ్మెల్యే డా.సుధాకర్, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమీషనర్ భార్గవ్ తేజ, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ సుభాష్ చంద్రబోస్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాగు నీటి అంశంపై జిల్లా ఇన్చార్జ్ మంత్రి మాట్లాడుతూ వేసవికాలం అయినందున గ్రామాల్లో ఉన్న రక్షిత నీటి పథకాలు, ఇతర నీటి పథకాలు సక్రమంగా పనిచేసేలా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఇరిగేషన్ ప్రాజెక్టులపై చర్చలో భాగంగా మంత్రి మాట్లాడుతూ ఎగువ భద్ర ప్రాజెక్టుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో ఎస్ఎల్పి ఫైల్ చేసిందని, లిస్టు కూడా అయిందని తెలిపారు.. ఈ సమస్యను కోర్టు ద్వారా పరిష్కారం సాధించాలనుకుంటున్నట్లు మంత్రి స్పష్టం చేశారు.వర్షపు నీటి ఆధారంగా ఉన్న గాజుల దిన్నె ప్రాజెక్ట్ కు ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత స్లూయిస్ ఏర్పాటు చేసి హంద్రీ నీవా నుంచి నీటిని తీసుకున్నామని, ఇది 30,40 సంవత్సరాలుగా ఉన్న డిమాండ్ అని మంత్రి తెలిపారు..ఈ ప్రాజెక్ట్ నీటి నిల్వ సామర్థ్యాన్ని కూడా ఒక టీఎంసీ అదనంగా పెంచడం జరుగుతోందని మంత్రి తెలిపారు.

2లో

# అ'స'మాన్యుడు..!



**: సామాన్యుడిగా మారిపోయిన మంత్రి బుగ్గన**
**: పార్క్‌ల్లో వాకింగ్ చేస్తూ వినతుల స్వీకరణ**
**: పురవీదుల్లో పాదయాత్రతో జనంతో మమేకం**
**: పార్క్ బెంచ్‌పై అ'సమాన్యుడి'లా 'చిట్ చాట్'**
**: ఎన్ఎఫ్ఐఆర్ జనరల్ సెక్రటరీ మర్రి తోడుగా...**

**డోన్, మే 2, ప్రభాతవార్త :** ఎప్పుడూ రౌండ్ ద క్లాక్ బిజీబిజీగా రోజును గడిపేసే రాష్ట్ర క్యాబినెట్‌లోని కీలకమంత్రి అయిన బుగ్గన రాజారెడ్డి మంగళవారం డోన్ పట్టణంలో సామాన్యుడిలా మారిపో యారు. హోరెత్తే జనవినతులమద్య గజిబిజిగా కన్పించే ఆయన ఒక అ'స'మాన్యుడిలా మారి పట్టణంలోని పురవీ దుల్లో వెల్లే పాదాచారులతోనూ, పార్క్‌ల్లో వాకింగ్ చేసే వారితోనూ సమస్యలను స్వీకరిస్తూ పిచ్చాపాటీగా (చిట్ చాట్) మాట్లాడుతూ సుమారు 4గంటలపాటు సామాన్య జనంతోనే మమేకమైపోయారు. కోర్టు సమీపంలోని రామసుబ్బయ్య మున్సిపల్ పార్క్‌ల్లో ఏకంగా ఒక బెంచ్‌పై సామాన్యుడిలా కూర్చుని అక్కడికి వచ్చినవారందరితో చిట్‌చాట్ చేసారు. ఈయనతోపాటు ఎన్ఎఫ్ఐఆర్ జనరల్ సెక్రటరీ మర్రి రాఘవయ్యగౌడ్ కలసి వాకింగ్ చేసారు.

**వివరాల్లోకి వెల్తే...** ఎపిఐఐసి స్టేట్ డైరెక్టర్ మర్రి గోవిందరాజ్ భార్య అయిన మర్రి శ్రీదేవి అనారోగ్యంతో బాదపడ్తూ నిన్నటిదినం మృతిచెందిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో ఆ కుటుంబాన్ని పరామర్శించేందుకు డోన్ వచ్చిన బుగ్గన మర్రి స్వగృహానికి వెళ్లి కుటుంభసభ్యులను పరామర్శించారు. గోవిందరాజ్ తండ్రిఅయిన మర్రి రాఘవయ్యను కలసి క్షేమసమాచారాలను అడిగి తెలుసు కున్నారు. అక్కడినుంచి మంత్రి బుగ్గన నడిచివస్తూ కోర్టు రోడ్ మీదుగా ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్, ఇండోర్ స్టేడియం, కూరగాయల మార్కెట్ మీదుగా రామసుబ్బయ్య తోట మున్సిపల్ పార్కువరకు దారిపొడవున వాకింగ్‌చేస్తూ కన్పించినవారిని పలుకరిస్తూ సామాన్యులతో సమస్యలను పంచుకుంటూ పార్క్‌లోని సిమెంట్ బెంచ్‌పై సేదతీరారు. ఒక సామాన్యుడిలా అక్కడే కూర్చుని పార్క్‌కు వచ్చిన జనంతోనూ ఆయన ముచ్చటించారు. అక్కడినుంచి పార్టీ కార్యాలయానికి నడిచివచ్చారు. సమారు 4గంటలపాటు కాలిబాటద్వారానే మంత్రి రోడ్డుపై వెల్లే జనంతో మాట్లాడుతూ ముచ్చటిస్తూ తన వినూత్న పర్యటనను కొనసాగించారు. కార్యక్రమంలో మంత్రి వెంట మర్రి రాఘవయ్యతోపాటు మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్, ఎంపిపి కమలాపురం రాజశేఖర్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ రామచంద్రుడు, సీనియర్ న్యాయవాది నాగభూషణంరెడ్డి, శీలం భాస్కర్‌నాయుడు, ప్యాపిలి మండల నాయకులు మెట్టుపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీరామిరెడ్డి, గండికోట చిన్నరామాంజినేయులు, వైకాపా నాయకులు పోస్ట్ ప్రసాద్, ఆర్‌యి రాజవర్దన్, ఆఫీస్ సిబ్బంది మహేశ్వరరెడ్డి, రమేష్‌రెడ్డి, గజేంద్రరెడ్డి, దోరపల్లి చిరంజీవి, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, వివిధ గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు చనుగొండ్ల వెంకోబరావు, వెంకటనాయునిపల్లి చంద్రశేఖర్, గొల్ల రామక్రిష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.



# అకాలవర్షం.. అపారనష్టం..!



**- కుదేలు అయిన వరిరైతు**
**- ఆధుకోవాలంటున్న రైతాంగం**

**పాములపాడురూరల్,మే2,ప్రభాతవార్త :** గత రెండు,మూడురోజులుగా కురుస్తున్న అకాలవర్షం అపారనష్టాన్ని మిగిల్చింది. ఆరుగాలం కష్టించి పండించిన రైతాంగానికి నిరాశే మిగిలింది.వేలాది రుపాయాలు పెట్టుబడులు పెట్టి పంట చేతికి వచ్చిన సమయంలో అకాల వర్షం దెబ్బకు రైతాంగం కుదేలయ్యారు.ఈకోవలోనే పాములపాడు మండలంలో కురుసిన అకాలవర్షానికి రైతాంగానికి తీవ్రనష్టాన్ని మిగిల్చింది.రబీసీజన్‌లో పాములపాడు మండలంలో సాధరణ విస్త్రీర్ణం సాగు 4914 హెక్టార్లు కాగా 5455 హెక్టార్లలో వివిధ పంటలను సాగు చేశారు.వరి సాధరణ విస్త్రీర్ణం సాగు 160 హెక్టార్లు కాగా కేసి ఆయకట్టు కింద 63 హెక్టార్లలలో రబీసీజన్‌లో రైతన్నలు సాగు చేశారని వ్యవసాయ అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి.మండలంలోని వేంపెంట,మద్దూరు,రుద్రవరం,భానకచర్ల,శాంతిని లయం,పెంచికలపల్లి తదితర గ్రామాల్లో అకాల వర్షానికి వరిపైరు నేలవాలింది.దీంతో వరి రైతు నష్టపోవాల్సి న పరిస్థితి దాపరించింది.మండలంలో అధికవర్షపాతం నమోదు అయినప్పటికి క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న పంటలను వ్యవసాయాధికారులు పరిశీలించిన ధాఖలాలు కనిపించడం లేదు.పెట్టినపెట్టుబడులు కూడా రాకపోవడంతో అన న్దాతల పరిస్థితి అయోమయంగా మారింది.ప్రభుత్వం దెబ్బతిన్న పంటలకు పరిహారం మంజూరు చేసి రైతన్నలను ఆదుకోవాలని రైతుసంఘాల నాయకులు డిమాండు చేస్తున్నారు.గిట్టుబాటు ధర ఆశించిన స్థాయిలో ఉన్న సమయంలో ప్రకృతి రైతన్నలపై కన్నెర చేయండతో కర్షకులు గగ్గోలు పెడుతున్నారు.సంబంధిత వ్యవసాయాధికారులు గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన నష్టపోయిన రైతాంగానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు.

# సుజాత ఇంట్లో... ఏసీబి సోదాలు..!

**: జిల్లా కో ఆపరేషన్‌శాఖ సహామ రిజిస్ట్రార్..**
**: రూ.8.21 లక్షల నగదు 300 గ్రాముల బంగారం స్వాధీనం..**
**: శివనారాయణ స్వామి ఎబిసి డిఎస్పీ..**

**కర్నూలు క్రైమ్,మే,02,ప్రభాతవార్త :** కర్నూలు నగరంలోని శ్రీరామ్ నగర్ నాగులకట్ట ప్రాంతంలోని కర్నూలు జిల్లా కోఆపరేటివ్ డిపార్ట్ మెంటు సహాయ రిజిస్ట్రార్ పి సుజాత స్వగృ హంలో మంగళవారం ఎసిబి అధికారులు సోదాలు నిర్వహ్వించారు.ఈ సందర్భంగా ఎసిబి డిఎస్పీ శివనారాయణ స్వామి మాట్లాడుతూ ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయనే ఆరోపణలపై ఉదయం 1-00 నుంచి సోదాలు కొనసాగించినట్లు పేర్కొన్నారు.కర్నూలులో 7 ప్రదేశాలలో జిరిపిన సోదాల్లో రూ.8.21 లక్షలు నగదు 30తూలాలు బంగారం స్వాధీనం చేసుకున్నటుల చెప్పారు. అదేవిధంగా ఈ సోదాల్లో 4 ఇళ్ళు 8 స్థలాలు గుర్తించడం జరిగిందన్నారు.అయితే ఇంకా పూర్తి విచరాణ చేయాల్సి ఉందని డిఎస్పీ తెలిపారు.



# ఇద్దరు ముఖ్యమంత్రలను అందించిన నేల..!

- ఇక్కడకు రావడం నేను అదృష్టవంతుడైయ్యాను
- షాడిస్టు జగన్‌తో దివాళదిశగా ఆంధ్రరాష్ట్రం
- వచ్చేది మన ప్రభుత్వమే
- జాతీయ టీడీపీ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ నాయుడు



**కోడుమూరు, మే 2, ప్రభాతవార్త :** ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న సమయంలో కోడుమూరు నియోజకవర్గంలో దళిత వర్గం నుంచి దామోదరం సంజీ యవయ్య, కోట్ల విజయభాస్కర రెడ్డి లను ముఖ్యమంత్రులను అందించిన నేల కోడుమూరు అని జాతీయ తెలుగు దేశం ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నాయుడు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టు తున్న నారా యువగళం పాదయాత్ర 87వ రోజున మంగళవారం సాయంత్రం కోడుమూ రుకు చేరు కుంది. మండలంలోని వర్కూరు గ్రామం నుంచి ప్రారంబ మైన పాదయాత్రకు నియోజకవర్గం లోని ఆయా గ్రామాల నుంచి వచ్చిన తెలుగు దేశం పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. సాయంత్రం కోడుమూరుకు చేరుకొన్న నారా యువగళ పాదయాత్రకు భారీగా జనం తరలివచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సభలో నారా లోకేష్ మాట్లాడారు. అంతే గాక ఈ నియోజ కవర్గంలోనే సుంకులమ్మ,గోరంట్ల శ్రీ లక్ష్మీమాధవ స్వామిలు ఉన్న పుణ్య క్షేత్రంలో కోడుమూరు ఉందన్నారు.ఈ నెలలో ఇద్దరు పుణ్యమూర్తులను అందించిన కోడుమూరుకు తాను రావడం ఎంతో అదృష్టం చేశాన న్నారు. అంతేగాక దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మొదటి సారిగా అది కారం చేపట్టిన రోజున సుంకేసులలో రైతుల సంక్షేమం కోసం ఆనాడే బ్యారేజి నిర్మించారన్నారు. భారత దేశంలోనే అత్యంత సంపన్నుడు ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి...

2లో

# సమస్యల వలయంలో అన్నదాత..!

**(మొదటి పేజీ తరువాయి ) :** అయోమయంలో ఉన్నారు.దీనికితోడు అవుకు మండలంలో గత కొన్ని రోజులుగా అకాల వర్షాలు కురవడంతో భారీగా తమ పంటలకు నష్టం వాటిల్లుతుంది.రైతులు పంట దిగుబడి వచ్చేసరికి ఈసారైనా ప్రభుత్వం సరైన గిట్టుబాటు ధరను ప్రకటిస్తుందో లేదో అనే సందేహంతో ఉన్నారు.ఈసారైనా ప్రభుత్వం గిట్టుబాటు ధర ప్రకటిస్తే తమ అప్పులు తీరుతాయని లేకపోతే అప్పుల బాధలు ఎక్కువవుతాయని రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం సరైన గిట్టుబాటు ధరను ప్రకటించి రైతులను కాపాడాలని రైతులు కోరుతున్నారు.

**ప్రభుత్వం ఆదుకోవాలి : రైతు ఆనంద్‌రెడ్డి**

నేను మెట్టుపల్లె గ్రామంలో రెండెకరాలలో వరి పంటను సాగు చేశాను.ఎకరానికి రూ.30వేల నుండి రూ.40వేల వరకు పెట్టుబడి వ్యయం అయింది.తీరా పంట చేతికొచ్చే సమయానికి అకాల వర్షం కురవడంతో పంట నేలకొరిగి తీవ్రంగా నష్టపోయాను.కావునా ప్రభుత్వం పంటనష్టాన్ని ఇచ్చి ఆదుకోవాలని రైతు కోరారు.

**వ్యవసాయాధికారి ప్రసాదరావు :**

అవుకు మండలంలోని రైతులకు వ్యవసాయంలో మెళకువలను,అధిక దిగుబడి కోసం సస్యరక్షణ చర్యలను ఎప్పటికప్పుడు వివరించడం జరుగుతుందని ఆయన తెలిపారు.అకాల వర్షాలు కురవడంతో అవుకు మండలంలోని పంటలు వరి,మిరప,జొన్న లకు తీవ్రంగా నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు.మండలంలో ఏర్పడిన పంట నష్టాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లామని ఆయన తెలియజేశారు.పంటనష్ట నమోదును అధికారులు తెలియజేసిన వెంటనే రైతులకు తెలియజేసి పంటనష్ట నమోదును చేస్తామని ఆయన తెలియజేశారు.అలాగే నకిలీ విత్తనాల ద్వారా మోసపోయిన రైతుల పొలాలను పరిశీలించడం జరిగిందని నంద్యాల నుండి శాస్త్రవేత్తలు వచ్చి పంటలను పరిశీలించారని అలాగే పంట దిగుబడి సమయాన్ని రైతులకు తెలియజేశారని ఆయన తెలియజేశారు.అదే విధంగా మండలంలో అధిక ధరలకు ఎరువులు అమ్మిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు.

## "వార్తా" విలేఖరికి రాష్ట స్థాయి అవార్డు

**(మొదటి పేజీ తరువాయి ) :** రాయలసీమ ప్రాంతం నుండి కొమ్మురామన్న ఎంపిక కావడం ఎంతో గర్వకారణం అని చెప్పవచ్చు. గత 25 సంవత్సరాలుగా కోసిగిలో జర్నలిస్ట్ గా పనిచేస్తూ రాష్ట్ర స్థాయి అవార్డు అందుకోవడం ఎంతో అభినందనీయమని చెప్పవచ్చు. రామన్న సేవలకు గతంలో కూడా కొన్ని పురస్కారాలు అందాయి. రెండు దశాబ్దాలకు పైబడి మీడియా రంగంలో ఉన్న రామన్న తన వార్తలతో ఎన్నో సమస్యలను ఎత్తిచూపాడు అనడం కన్నా... ఎన్నో జీవితాల్లో వెలుగు నింపాడు అనడమే సమంజసం. సమస్యలను అధికారులు పట్టించుకోక, నాయకులు లెక్కచేయక సమస్యలు సమస్యలుగానే నిలిచిపోవడంతో ప్రజలు నానా అవస్థలకు గురయ్యేవారు. అలాంటి పరిస్థితులను తన కలంతో ఎత్తిచూపి సమస్యల్లో ఉన్న ప్రజలకు అండగా నిలిచారు. జర్నలిస్టుగా వార్తలు రాయడమే కాక మండల స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు బాధితులకు సహాయం చేస్తూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. కోసగి మండలంలో పాత్రికేయుడిగా ఉంటూనే సమాజ సేవలో ముందుండటం ఆయన అలవాటు. సమాజంలో వచ్చే సమస్యలపై పోరాడమే గాక సమాజ అభివృద్ధికి తన వంతు సహాయ పడటం ఆయనకు గుర్తింపును తీసుకువచ్చింది. అలాంటి రామన్నకు నేడు అవార్డు రావడం పై జర్నలిస్టులు, అధికారులు, ప్రజాసంఘాల నాయకులు, రాజకీయ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆయనను అభినందించారు. ముఖ్యంగా "వార్త" కర్నూలు జిల్లా బ్రాంచ్ మేనేజర్ మధుసూదన్ రావు, ఎడిషన్ ఇన్చార్జి మధు లతో పాటు వార్త దినపత్రిక పాత్రికేయులందరూ ఆయనకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

## తాగునీటి సమస్యపై..అప్రమత్తంగా ఉండండి

**(మొదటి పేజీ తరువాయి ) :** శీశీరాయలసీమ మీద తమ ప్రబుత్వం ప్రత్యేక శ్రద్ధ ఉందని మంత్రి స్పష్టం చేశారు.. కొన్ని సాంకేతిక కారణాల వల్లే కర్నూలు లో కృష్ణా యాజమాన్య రివర్ బోర్డు కార్యాలయం ఏర్పాటు చేయలేదని మంత్రి సబ్యులకు సమాధానం ఇచ్చారు.ఊనిబబ కాలువ నిర్వహణ కు సంబంధించిన వివరాలు ఇవ్వాలని, నిధుల కేటాయింపుకు తగిన చర్యలు తీసుకుంటామని సంబంధిత ఇంజనీర్ ను మంత్రి ఆదేశించారు..కోవిడ్ సమయంలో వైద్య సేవలందించిన 280 మంది డాక్టర్ లకు జీతాల అంశంపై పరిశీలిస్తున్నామని సబ్యుల ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు.సమావేశంలో చర్చించిన అన్ని అంశాల మీద చర్య తీసుకున్న నివేదికను వచ్చే సమావేశం లోపు సబ్యులకు అందజేయడం జరుగుతుందని జిల్లా ఇంఛార్జి మంత్రి పేర్కొన్నారు.రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ఎల్ ఎల్ సి కి సంబంధించి జీరో నుంచి 250 కిలోమీటర్ల వరకు తమ ప్రబుత్వం 1400 కోట్ల రూపాయలు ఖర్చు చేసి లైనింగ్ పనులు చేయడం వల్లే ఈరోజు కోడుమూరు వరకు నీటితో సస్యశ్యామలంగా ఉందని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సమావేశాన్ని ప్రారంభిస్తూ, కర్నూలు జిల్లాను అభివృద్ధిలో రాష్ట్రం లో మెరుగైన జిల్లా గా తీర్చి దిద్దే దిశగా ఈ వేదిక ఉపయోగ పడాలని, ఆ మేరకు కార్యాచరణ ప్రణాళిక ను రూపొందిస్తామని పేర్కొన్నారు.

## ఇద్దరు ముఖ్యమంత్రులను అందించిన నేల..!

**(మొదటి పేజీ తరువాయి ) :** వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. ఆనాడు తండ్రిని అడ్డం పెట్టుకొని లక్షల కోట్ల రూపాయలను సంపాదించారని ఆరోపించారు. సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని దివాళ తీసాడు ఈ షాడిస్టు జగన్ అన్నారు. షాడిస్టు జగన్ పాలన వల్ల నేడు ఆంధ్రరాష్ట్రం అడుక్కుతినే పరిస్థితి చేరుకుందన్నారు. పేదరికం లేని రాష్ట్రంగా తీసుకుపోవడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమన్నారు. తెలుగుదేశం హయంలోనే రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు తీసుకుపోయిన ఘనత మనకే దక్కిందన్నారు. ఈ పేదల స్వరం వినిపించడానికే తాను పాదయాత్రను నిర్వహిస్తున్నానన్నారు. తాను చేస్తున్న పాదయాత్రను అడ్డుకునేందుకు జగన్ పూరారా ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. తనను అడ్డుకుంటున్న నేతలకు తాను ఒక్కటే చెప్పాను, సాగిదిస్తే పాదయాత్ర, లేదంటే దండయాత్రగా మారుతుందని హెచ్చరించారు. గత నాల్గేళ్లుగా జగన్ ప్రభుత్వం పాలన అంతా ఇసుక మాఫియా,ఎర్రమట్టి,భూకబ్జాలు చేస్తూ ఆ పార్టీ నేతలంతా సంపన్నలు అయ్యారు తప్ప పేదలకు ఎలాంటి న్యాయం జరగడం లేదన్నారు. ఇలాంటి దుష్ట పాలనను వచ్చే ఎన్నికల్లో తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు.

**దళితులను హత్యలు చేస్తుంటే..మీరు ఏమి చేస్తున్నారూ..:** తాను కోడుమూరులో పాదయాత్ర చేస్తే అడ్డుకుంటానని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ చేసిన ప్రకటనపై నారా లోకేష్ స్పందించారు. జగన్ పాలనలో ఇప్పటి వరకు ఎంత మంది దళితులను హత్య చేశారో మీకు తెలుసా అని కోడుమూరు ఎమ్మెల్యేకు గుర్తు చేశారు. ఈ హత్యలు చేస్తుంటే మీరు ఎక్కడ ఉన్నారని అన్నారు. వైకాపాలోనే గుర్తింపు ఇవ్వడం లేదని బహిరంగంగా ప్రకటనలు చేసుకుంటున్నావు, అందుకే ముందుగా పార్టీలో మీ పరిస్థితి ఏమిటో అది ఆలోచించాలని చురకలు వేశారు.

**కోడుమూరును శాషిస్తున్న షాడిస్టు ఎమ్మెల్యే కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి :** కోడుమూరు నియోజకవర్గంలో షాడో ఎమ్మెల్యే కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకొని కోట్లాది రూపాయలను సంపాదించారన్నారు. ఇక్కడ ఉన్న ఎమ్మెల్యేని జీరో చేసి అంతా తానే అనుకొని దందాలు చేస్తున్నారన్నారు. ఈ నియోజకవర్గంలో కొత్తగా ఎవరైన రియల్ వ్యాపారాలు చేస్తే ముందుగా ఆ షాడో ఎమ్మెల్యేకి పన్ను కట్టాల్సిన పరిస్థితులు ఇక్కడ ఉన్నాయని ఆరోపించారు. అంతేగాక అక్రమ ఇసుక వ్యాపారాలు, ఎర్రమట్టి తవ్వకాలు,షెటిల్‌మెంట్లు చేస్తూ అత్యంత సంపన్నులు అయ్యారని, ఇలాంటి వారికి ప్రజా సంక్షేమాలు ఎందుకు గుర్తుకు వస్తాయన్నారు. వైకాపా నాయకులకు ప్రజల సంక్షేమం పట్టదని, వారికి అక్రమ సంపాదనే ధ్యేయంగా ఉన్నారని, ఇలాంటి నేతల మధ్య ఇరుకున్న కోడుమూరు నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో ఇక్కడ పచ్చ జెండా ఎగుర వేసి ప్రజా పాలన అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి,కోట్ల సూజాతమ్మ,కోట్ల రాఘవేంద్రారెడ్డి,ఎమ్మెల్సీ భీంరెడ్డి రాజాగోపాల్‌రెడ్డి,బి.టి నాయుడు,బి.సి జనార్ధన్‌రెడ్డి, కోడుమూరు సర్పంచ్ భాగ్యరత్న తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిని కలిసిన జిల్లా ఎస్పీ..



**కర్నూలు క్రైమ్,మే,02,ప్రభాతవార్త :** కర్నూలు నగరంలోని 2వ పటాళం అతిథి గృహంలో విచ్చేసిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం ని మంగళవారం కర్నూలు జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ అతిథి గృహంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం జిల్లాలోని పలు సమస్యల పై చర్చించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

## బియ్యముతో పాటు జొన్నలు పంపిణీ

**కోవెలకుంట్ల,మే 2, ప్రబాతవార్త :**

రాష్ట్రంలో ఉన్న నిరుపేదలకు ప్రభుత్వం రేషన్ సరుకులతో పాటు నూతనంగా జొన్నలను పంపినీ చేస్తున్నదని పట్టణుపసర్పంచు జిసిఅర్ సూర్యనారాయణరెడ్డి అన్నారు. పేదలందరిక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి అందించే రేషన్ సరుకులతో మే నెల నూతనంగా జొన్నలను పంపిణీకి శ్రీకారము చుట్టింది.వీటిని ఉపసర్పంచు సూర్యనారాయణరెడ్డి పేదలకు పంపినీ చేపట్టారు. ఈసందర్బముగా అయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు నిరుపేదలకు పట్టెడు అన్నము పెట్టడానికి ప్రతి నెల కోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్నదని చెప్పారు. దానికి తోడు ఈ నెలలో ఏకంగా జొన్నలను కూడా అందిస్తున్నదని చెప్పారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకుడు చిక్కేపల్లె ప్రసాదరెడ్డి, గువ్వల రామకృష్ణారెడ్డి విఅర్ఎ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్నలు విక్రయించేందుకు రైతులకు అవస్థలు

**-కానరాని కొనుగోలు కేంద్రాలు**

**కొత్తపల్లి,మే 2,ప్రభాతవార్త:** ప్రభుత్వమే మొక్కజొన్నను గిట్టుబాటు ధరతో కొంటుందని ప్రకటించడంతో ఎదురుపాడు గ్రామంలో 20 మంది రైతులు 1400 కింటాళ్ళు అమ్ముకునేందుకు రైతు భరోసా కేంద్రంలో నమోదు చేసుకునా న్రారు. కానీ ఇంత వరకు రైతు భరోసా కేంద్రలో ఎలాంటి చర్యలు చేపట్టలేదు. రైతులు 15 రోజులు క్రితం పంటను కోసి కప్పులుగా పోగు చేసి సిద్దంగా ఉంచారు. హఠాత్తుగా కురుస్తున్న వర్షాలకు ధాన్యాన్ని కాపాడుకోవడానికి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దళారులు రూ.1600లకు కొంటామని రైతులకు చెబుతున్నారు. పెట్టిన పెట్టుబడులకు కూడా రాని ధరలకు దళారులు అడుగుతున్నారని, ప్రభుత్వ ప్రకటించిన విధంగా వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు చేయాలని లేని పక్షంలో రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని వాపోతున్నారు. ఇప్పటికైన సంభంధిత అధికారులు స్పంధించి మొక్కజొన్నను కొనుగోలు చేయాలని వారు కోరారు.

## ఉల్లిపంటసాగుకు క్రాప్ హాలీడే ప్రకటించిన హెచ్ కైరవాడి రైతులు

**గోనెగండ్ల మే 2 ప్రభాతవార్త :** గత నాలుగేళ్లుగా ఉల్లి పంటకు గిట్టుబాటు ధరలేదు సాగు చేసి అప్పుల పాలుకావాల్సి వస్తుంది,ఇక సాగు చేయలేము అంటు హెచ్ కైరవాడి గ్రామానికి చెందిన ఉల్లి రైతులు ఈఏడాది ఉల్లిపంటకు క్రాప్ హాలీడేను ప్రకటించారు.మంగళవారం గ్రామానికి వచ్చిన నారాలోకేష్‌కు వినతి పత్రం అందజేశారు.మా గ్రామంలో 4వేల ఎకరాల భూమి ఉంది. అందులో 75శాతం ఉల్లి పంటనే పండిస్తాము.గత నాలుగేళ్లుగా ఉల్లికి గిట్టుబాటు ధరలేదు.ఈ ఏడాది మరీ దారుణంగా ఉల్లిధర ఉంది. దీంతో ఇక ఉల్లి పంటను సాగు చేయలేమని ఈ ఏడాది క్రాప్ హాలీడేను ప్రకటించామని వారు వివరించారు.టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత కనీస మద్దుత్తు ధర రూ.2000 కల్పి ంచాలని కోరారు.ఇందుకు స్పందించిన నారా లోకేష్ మాట్లాడుతూ బాబాయి హత్య కేసులో బెయిలో జైలో అంటు అనుమానంతో రైతాంగాన్ని సీఎం జగన్ మరిచిపోయాడని ఆయన ఎద్దేవా చేశారు.రైతాంగ సమస్యలు తెలియని అసమర్థ సీఎం జగన్ అని రైతులను అప్పుల ఊబిలో నెట్టాడని తెలిపారు.జగన్ నిర్వాకం వల్ల మూడు వేల మంది రైతులు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు.టీడీపీ అధికారంలోకి వచ్చాక ఉల్లి రైతులను ఆదుకుంటామని తెలిపారు.

**- విలాంగుల పెన్షన్‌ను పెంచాలి .. :** శ్రీప్రభుత్వం వృద్దాప్య పెన్షన్‌ను పెంచుతున్నారే కాని వికలాంగుల పెన్షన్‌ను పెంచడం లేదని కావున టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వికలాంగుల పెన్షన్‌ను పెంచాలని హెచ్ కైరవాడి గ్రామ వికలాంగులు నారా లోకేశ్‌కు వినతి పత్రం అందజేశారు.ఇందుకు స్పందించిన లోకేష్ ప్రభుత్వం వచ్చిన తరువాత పెంచేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## అకాలవర్షం వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలి

**పగిడ్యాల,మే 2,ప్రభాతవార్త :** ఉమ్మడి కర్నూలు జిల్లాలో కురిసిన భారీవర్షాల కారణంగా రైతులు సాగుచేసిన వివిధపంటలు పూర్తిగా దెబ్బతినడంతో రైతులు తీవ్రంగానష్టపోయారనీ ఉమ్మడి కర్నూలు జిల్లా బిజెపీ మాజీ జిల్లా అధ్యక్షుడు పిట్టం ప్రతాపరెడ్డి అన్నారు. పగిడ్యాల మండలం ప్రాతకోటలో మంగళవారం అయన మాట్లాడుతూ భారీగా కురిసిన వర్షాలతో పాటువిపరీతంగా వీచిన ఈదురు గాలులకు మామిడితోటలు చాలా దెబ్బతిన్నాయన్నారు. మొక్కజొన్న, వరి పంట చేతికి వచ్చిన నేపథ్యంలో తడిసి మొలకలువచ్చి కొన్నిపొలాల్లో ఉండియాయన్నారు. మామిడి పంట అంతా కూడాను నేలపాలై ఎంతో నష్టంవాటిల్లిందన్నారు. ఈ పరిస్థితివల్ల రైతులు కన్నీరుమున్నీరై విలపిస్తున్నారన్నారు.కావున వ్యవసాయ అధికారులు ఉద్యాన పంటల అధికారులు గ్రామాల్లోని పొలాల్లో పర్యటించి పంటలకు కలిగిన నష్టాన్ని బేరీజువేసి రాష్ట్రప్రభుత్వానికి నివేదిక సమర్పించాలన్నారు. రైతులకు అవసరమైన పట్టాలు (టార్పాలిన్స్)రైతు బరోసా కేంద్రాలలో అందుబాటులో ఉంచి రైతులకు సరఫరాచేయాలన్నారు. అదేవిధంగా తడిసిన ధాన్యానికి ప్రభుత్వం గిట్టుబాటు ధరకల్పించి ఆదుకోవాలన్నారు. మిరపపంట కల్లాలలో అరబెట్టికున్న పంట అంతా తడిసి రంగు మారిపోయిదన్నారు. రైతులసంక్షేమం దృష్టిలో ఉంచుకుని రైతులను ఆదుకోవలసి బాధ్యత ఎంతైనావుందనీ బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు పిట్టం ప్రతాపరెడ్డి కోరారు.

## కుమార స్వామికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు,మే02,ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో లోక కలా ్యణం కొసం షష్టిని పురస్కరించుకొని దేవస్థానం ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి(కుమారస్వామి)వారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం,షష్టి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా(సర్కారిసేవగా)నిర్వహించబడింది.ఈ పూజ కార్యక్రమంలో ఏపి ఆటవీశాఖ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి,ఈఓ లవన్న లు పాల్గొన్నారు.కాగా కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోక కలా ్యణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉధ్యోగ,వ్యాపార,వ్యవహారాలలో అటుపోట్లు తొలగిపోయి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి.ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌబాగ్యలతో విలసిల్లాలని,ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,జనులకు ఆయారారోగ్యాలు,అన్ని సామాజిక వర్గాలు ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపి అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకం,సుబ్రహ్మణ్యఅష్టోత్తరము చేసిన అనంతరం సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేసారు.అదే విధంగా స్వామివారికి అభిషేకంతో పంచామృతాలతోనూ,వివిధ పళ్ల రసాలతోచేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## ఇళ్లస్థలాలకు పట్టాలు ఇచ్చేవరకు పోరాడుతాం-సిపిఐ

**పాములపాడు,మే2,ప్రభాతవార్త :** మండలంలోని కొత్త,పాతభానకచర్ల,గుండాలనట్టు గ్రామాలకు చెందిన ఇళ్లులేని నిరుపేదలకు ఇంటిస్థలం కేటాయించి పట్టాలు ఇచ్చేంతవరకు పోరాడుతామని సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు , జిల్లా నాయకులు రమేష్‌బాబు,రఘురామమూర్తిలు డిమాండు చేశారు.మంగళవారం పాములపాడులోని మండలపరిషత్తు కార్యాలయం నుండి తహసిల్ధార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా కార్యక్రమం చేపట్టారు.ఈసందర్బంగా వారు మాట్లాడుతూ 20 ఏళ్ల పైనుండి గ్రామాల మధ్యలో వారికి కేటాయించిన ఇంటిస్థలాలకోసం పోరాటం చేస్తున్నారని వారు తెలిపారు.ఇతర గ్రామానికి చెందిన వ్యక్తి నకిలి పాసుపుస్తకం చేయించుకొన్నారని వారు ఆరోపించారు.రెవెన్యూఅధికారులు స్పందించడం లేదని తెలిపారు.150 మంది నిరుపేదలకు 3సెంట్ల ప్రకారం స్థలం కేటాయించి పట్టాలు ఇవ్వాలని లేని పక్షంలో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో నాయకులు ప్రసాద్,ప్రతాప్,స్వాతి,రంజిత,పల్లె నాగరాజు పాల్గొన్నారు.

## ఏపిహెచ్‌ఎస్ఎస్‌పి బృందం వైద్యశాల తనిఖీ

**నందికొట్కూరు,మే 2,ప్రభాతవార్త:** పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని (ప్రభుత్వ ఆస్పత్రి) ఆంధ్రప్రదేశ్ హెల్త్ సిస్టం ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ సపోర్ట్ మిషన్ టీం డాక్టర్. గురురాజేష్ ఆధ్వర్యంలో మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్పటల్‌లో జరుగుతున్న వివిధ విభాగాలలోను, ప్రధానంగా ల్యాబ్ ఫార్మసీ హాస్పటల్ యొక్క పరిసరాల పరిశుభ్రత గురించి, వైద్యుల పనితీరును పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న నూతనంగా నిర్మించిన ఆస్పత్రిని సందర్శించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణ, స్థానిక వైద్యాధికారి డాక్టర్.రాయుడు, డా.ప్రసాద్, డా.సునీల్, డా.ప్రవీణ్, స్టాఫ్ నర్స్ భువనేశ్వరి, ఫార్మాసిస్ట్ కృష్ణమూర్తి, ల్యాబ్ టెక్నిషన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేడే మండల సర్వసభ్య సమావేశం

**వెలుగోడు,మే 2,ప్రభాతవార్త:** ఈ నెల 3వ తేదీన వెలుగోడు మండల సర్వసభ్య సమావేశం ఎం.పి.పి.లాలం రమేష్ అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయం నందు జరుగుతుందని ఎంం.పి.డి.ఓ. అమానుల్లా ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని, ప్రజా ప్రతినిధులు హాజరవుతారని ఆయన తెలిపారు.

## వేసవి సెలవుల్లోనే బదిలీలు జరపాలి

**వెలుగోడు,మే 2,ప్రభాతవార్త:** ఈ విద్యా సంవత్సరంలోనే వేసవి సెలవుల్లో బదిలీలను జరిపి పాఠశాల విద్యను సక్రమమైన మార్గంలో నిర్వహించాలని యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ నాగస్వామి నాయక్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని జడ్పీహెచ్ స్కూల్ నందు యుటిఎఫ్ వెలుగోడు మండల శాఖ ఆధ్వర్యంలో యుటిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు రామిరెడ్డి 7వ వర్ధంతి సంధర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతు 2023 జనవరిలో జరిపిన ప్రమోషన్లు పొందిన వారికి ప్లేస్‌మెంట్ ఇవ్వాలి, 12వ పిఆర్‌సి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎప్ మండల అధ్యక్షులు సోమన్న, ప్రధాన కార్యదర్శి జాకీర్‌హుశ్సేన్, జిల్లా ఆడిట్ కమిటీ కనీ ్వనర్ జె.ఎం.డి. రఫీ, ఉపాధ్యాయులు సురబమణ్యం, రామక్రిష్ణ, ఫకీర్‌అహ్మద్, కలాం, జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

## విరుపాపురంలో లోపించిన పారిశుద్ధ్యం

**హాలహర్వి,మే 2,ప్రభాతవార్త :** గ్రామాల్లో పారిశుద్ధ ్యం పనులు అటకెక్కాయి. అధికారులు,ఆరోగ్యం సిబ్బంది గ్రామాల గురించి పట్టించుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. మురికి నీరు వేళ్లే మార్గం లేక మురుగునీరు రోడ్లపై,ఇళ్లపక్కన నిల్వ వున్నాయి. మండలంలోని విరుపాపురం గ్రామంలో పారిశుద్ధ్యం లోపం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ముఖ్యంగా విరుపాపురం గ్రామంలో కురువ కాలనీలో రోడ్లపై మురుగునీరు,వర్షపునీరు నిత్యం ప్రవహిస్తూనే ఉంటాయి. దీంతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని ప్రజలు వాపోతున్నారు. రోడ్లపై నిత్యం మురుగునీరు పారుతుండడంతో రోడ్లు చిత్తడిగా మారాయి. దీంతో దోమలు వ్యాప్తి చెంది విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉందని ఆ గ్రామస్తులు వాపోతున్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు విరుపాపురం గ్రామ పంచాయతీకి దాదాపు రూ.5లక్షల వరకు అభివృద్ధి నిధులు మంజూరైనా ఎలాంటి అభివృద్ధి పనులు నిర్వహించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. పారిశుద్ధ్యం పనులు చేపట్టాలని పలుమార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విరుపాపురం గ్రామంలో పారిశుద్ధ ్య నివారణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**పారిశుద్ధ ్య పనులు చేపడతాం :- ఎంపిడిఓ ఆంటోని**

విరుపాపురం,నిట్రవట్టి గ్రామాల్లో పారిశుద్ధ ్య పనులు నిర్వహిస్తాం. మండలంలోని ప్రతి గ్రామంలో పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. విరుపాపురం గ్రామంలో సిసిరోడ్లు,డ్రైనేజీ కాలువల నిర్మాణం కోసం నిధులు మంజూరుకు జిల్లా అధికారులకు ప్రతిపాదనలు పంపించామని నిధులు మంజూరైతే సిసిరోడ్లు,డ్రైనేజీ కాలువల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం.

## మొక్కల పెంపకంపై అవగాహన కల్పించండి

**హాలహర్వి,మే 2,ప్రభాతవార్త :** రైతులు మొక్కల పెంపకంపై అవగాహన కల్పించాలని ఏపిఓ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా చిన్న,సన్న కారు రైతులకు పండ్ల మొక్కలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. మొక్కల సంరక్షణ కోసం ప్రతి నెల రూ.6వేలు వేతనం ఇవ్వడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. పండ్ల మొక్కలు పెంచడం వల్ల రైతులు అధిక దిగుబడులు సాధించడమే కాకుండ ఎక్కువ లాభం పొందవచ్చున్నారు. కావున ఫీల్డ్ అసిస్టెంట్లు మొక్కల పెంపకంపై రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. అంతేకాక మండలంలో 6వేల జాబ్‌కార్డులు ఉన్నాయన్నారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఉపాధి పనులు కల్పిస్తామన్నారు.పని ప్రదేశంలో అత్యవసర వైద్య సేవలు,తాగునీరు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## సత్యసాయి స్కూల్‌లో సమ్మర్ క్యాంప్ కరాటే శిక్షణ

**వెల్దుర్తి,మే2,ప్రభాతవార్త :** స్థానిక సత్యసాయి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో కరస్పాండెంట్ జి.వి.రమణ ఆధ్వర్యంలో సమ్మర్‌క్యాంప్ కరాటే శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి మండల జడ్పీటిసి సభ్యులు దాదిపోగు సుంకన్న ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.వేసవిలో ఎండవేడిమికి విద్యార్థులు బయటకు తిరగకుండా ఇలాంటి శిక్షణలో పాల్గొనడం మంచి తరుణమని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం గఫూర్,కోచ్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## యువనేతను కలిసిన మత్స్యకార్మికులు

**గోనెగండ్ల మే 2 ప్రభాతవార్త :** గాజులదిన్నె ప్రాజెక్టు చెందిన మత్స్యకారులు మంగళవారం యువనేత నారా లోకేశ్‌ను కలిసి వారి సమస్యలను విన్నవించారు.ఈ సందర్భంగా మత్స్య కారులు మాట్లాడుతూ గతంలో మాకు సబ్సీడీ కింద వలలు,ఫైబర్ తెప్పలు,బోట్లు ఇచ్చే వారని ప్రస్తుతం ప్రభుత్వంలోఒఒ ఆవేమి ఇవ్వడం లేదని వర్షం వచ్చినప్పుడు గాజులదిన్నె ప్రాజెక్టులోని చేపలు నీటిలో కొట్టుకు పోతున్నాయని ఇందుకు గాను ఎటువంటి పరహారం ఇవ్వడం లేదని వారు అన్నారు.సముద్రప్రాంతాలలో నదులలో చేపలు పట్టే వారికి ఇచ్చే బరోసాను మాకు ఇవ్వలని కోరారు.ప్రమాదవశత్తు మృతి చెందిన ప్రమాదభీమా కల్పించాలని కోరారు.ఇందుకు స్పందించిన నారా లోకేశ్ మాట్లాడుతూ మత్స్యకారుల పొట్టకొట్టేవిధంగా జగన్ ప్రభుత్వం జీవో నెం 217ను తీసుకువచ్చిందని ఈ జీవో ద్వార చేపల చెరువులను వైసిపి నాయకులు స్వాదీనం చేసుకున్నారని తెలిపారు.టీడీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత గతంలో మాదిరే సబ్సీడీ కింద వలలు,ఫైబర్ తెప్పలు,బోట్లు ఇస్తామని తెలిపారు.బీమా సౌకర్యం కూడా కల్పిస్తామన్నారు.ఈకార్యక్రమంలో తెలుగుయువత జిల్లా మాజీ ఉపాధ ్యక్షుడు కె.రామకృష్ణ,మత్స్యకారుల సంఘం నాయకులు రంగస్వామి,శ్రీనివాసులనాయుడు పాల్గొన్నారు.

## గాజులదిన్నె ప్రాజెక్టు ముంపు రైతులు నారాలోకేశ్ కు వినతి పత్రం అందజేత

**గోనెగండ్ల మే 2 ప్రభాతవార్త :** గోనెగండ్ల మండలంలోని గాజులదిన్నె క్రాస్‌రోడ్డు నుండి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర ప్రారంభం అయింది.ఈ పాతయాత్రంలో గాజులదిన్నె ప్రాజెక్టు ముంపు రైతులు ఐరన్‌బండ(ఏ),ఎన్నెకండ్ల, గంజహళ్ళి, గోనెగండ్ల,నేరుడుప్పల గ్రామాల రైతులు నారాలోకేశ్ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల రైతులు మాట్లాడుతూ 1977 సంవత్సరంలో గాజులదిన్నె ప్రాజెక్టు కట్టడానికి మా తల్లిదండ్రులు దాదాపు 5000వేల ఎకరములు భూమి ఇచ్చియున్నారు.ప్రస్తుతం మిగిలిన ఒక ఏకరము,రెండు ఎకరములు భూమి తో మేము వ్యవసాయం చేసుకొని జీవనము సాగిస్తున్నాం.ప్రస్తుతం గాజులదిన్నె ప్రాజెక్టు ఎత్తు పెంచాలి అని ప్రస్తుత ప్రభుత్వం ఆదేశాలు జారీ చేశారు.గతంలో మీ నాన్న శ్రీనారా చంద్రబాబునాయుడు ఎమ్మిగనూరు సభలో ఎత్తు పెంచవలసిన అవసరం లేదు,రైతుల పొట్టకొట్టడం సరికాదు అని మాట్లాడారు.ప్రస్తుత ప్రభుత ్వం పార్టీ నాయకులు పర్సెంటేజ్ కొరకు గాజులదిన్నె ప్రాజెక్టు ఎత్తును పెంచాలని పనులు మొదలు పెట్టిన్నారు.ముంపుకు గురి అవుతున్న రైతులు సమస్యలు తీర్చడం లేదు.మాగ్రామంలో భూమి రేటు రూ.25,00.000,నుండి రూ.30,00,000,వరకు భూమి రేటు ఉంది.కాని ముంపు కి గురి అయినా భూములకు కేవలం రూ.4,20,000లక్షలతో భూమికి పరిహారం ఇస్తామంటున్నారు.మాకు భూమికి భూమి ఇవ్వాలి,లేదా కనీసం భూమి ఏకరానికి రూ.25,00,000లక్షల వరకు పరిహారం ఇవ్వాలి అని తెలిపారు.అలాగే కనీసం జీవో98 ప్రకారం ప్రతి ఇంటికి ఒక ఉద్యోగము లేదా రిహాపీటేషన్ క్రింద 5,00,000లక్షలు అందజేయాలని కోరారు.ఈకార్యక్రమంలో గాజులదిన్నె ప్రాజెక్టు ముంపు రైతులు నజీర్‌సాహెబ్,రమేష్‌నాయుడు,చిన్నరంగూల్‌భాష,కౌలుట్లయ్య,వలిభాష,ఫకృద్దిన్,భాష,ఎన్నెకండ్లవెంకటేశ్వరరెడ్డి,శ్రీనివాసరెడ్డి,యు. నాగరాజు,యు.లక్ష్మన్న, బాలరాముడు తదితరులు పాల్గొన్నారు.

## క్రిష్ణాపురంలో ఘనంగా దేవర

**- దేవరలో తెనేటీగల దాడి**

**- దాడికి గురైన 10 మందిని 108 అంబులెన్స్‌లో తరలింపు...**

**వెల్దుర్తి,మే2,ప్రభాతవార్త :** మండలంలోని క్రిష్ణాపురం గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచ్,గ్రామ పెద్దల ఆధ్వర్యంలో దేవర ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని సుంకులమ్మ, మారెమ్మ,కర్రెమ్మ,పెద్దమ్మ,గంగమ్మవ్వలకు ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు.బలిపశువులను ఊరేగింపు నిర్వహించి తెల్లవారుజామున బలిదానం చేశారు.ప్రజలు అమ్మవారికి కానుకలు సమర్పించి మొక్కు తీర్చుకున్నారు.అయితే మారెమ్మ ఆలయానికి వెళ్లే సమయంలో తెనేటీగలు దాడి చేయగా గ్రామానికి చెందిన గోపాల్‌రెడ్డి కుటుంబీకులతో కలిపి 10 మందిని తేనేటీగలు కుట్టాయి.వీరిని చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వఆసుపత్రికి 108 అంబులెన్స్‌లో తరలించారు.ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా వెల్దుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.యుగంధర్ పర్యవేక్షణలో వెల్దుర్తి,క్రిష్ణగిరి ఎస్సైలు పి.చం ద్రశేఖర్‌రెడ్డి,ఎం.చంద్రశేఖర్‌రెడ్డి పోలీసు సిబ్బంది బందోబస్తు చర్యలు చేపట్టారు.

## అయోధ్యనగర్‌లో తాగునీటి సమస్య తీరుస్తాం

**- సర్పంచ్ చలవాది రంగమ్మ**

**హొళగుంద,మే 2,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలోని అయోధ్యనగర్, పెద్దమసీదు,దేవమ్మ గుడి మరియు సినిమా లైన్‌లలో తాగునీటి సమస్య తీరుస్తామని మేజర్ గ్రామ పంచయాతీ సర్పంచ్ చలవాది రంగమ్మ,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్‌లు తెలిపారు. మంగళ వారం పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ దిద్ది కాలనీ నుండి ఈర్ల కట్ల వరకు 4ఇంచుల హెచ్‌డి పైప్‌లైన్ పనులను చేయిస్తున్నామన్నారు. 90శాతం పనులు పూర్తయ్యాయని త్వరలోనే నీటి సమస్య ఉన్న కాలనీల్లో నీటి సమస్య తలెత్తకుండ చూస్తామని పేర్కొన్నారు. డైరెక్ట్ కొళాయిలు ఉన్నందున అయోధ్యనగర్,సినిమాలైన్,దేవమ్మ గుడి,మసీదు లైన్ వారికి సరిగా నీరు అందడం లేదన్నారు. డైరెక్ట్ నీరును ఆపేసి నూతనంగా ఆన్ ఆఫ్ బటన్ ఏర్పాటు చేసి నీటి సమస్యను తీరుస్తామన్నారు. అలాగే కొన్ని కాలనీల్లోని కొళాయిల్లో మురికినీరు వస్తున్నాయని గ్రామప్రజలు పంచాయతీ అధికారికి తెలుపగా త్వరలోనే ఆ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. మొత్తం కొళాయిలు ఆన్ చేసి మురికి నీరు ఏ కొళాయి నుంచి వస్తున్నాయో చూసి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు పంపాపతి,గ్రామస్తులు తదితరులున్నారు.

## చేస్ పోటీలు విద్యార్థినీ విద్యార్థులకు మేదాశక్తిని అదికము చేస్తాయి-చల్లాశ్రీలక్ష్మి

**కోవెలకుంట్ల,మే 2,ప్రభాతవార్త :** విద్యార్థినీ దశ క్రీడలు ఒక బాగము ముఖ్యంగా చదరంగము విద్యార్థుల మేదాశక్తి అదికము చేస్తాయని అవుకు జెడ్‌పిటిసి సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మి అన్నారు.మంగళవారము కోవెలకుంట్లపట్టణంలోని అదర్శ పాఠశాల యందు వేసవి సెలవుల్లోబాగంగా కరస్పాడెంట్ శ్రీనివాసయాదవ అధ్యక్షతన చెస్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీలను రేనాటి వీరవనితగా పేరొందిన అవుకు జెడ్‌పిటిసి సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మి భగీరథరెడ్డి లాంచనంగా ప్రార ంబించారు. ఈసందర్బముగా అమె మాట్లాడుతు విద్యార్థులు ఉన్న సృజనాత్మక శక్తి ఈ పోటీలు వెలికి తీస్తాయని చెప్పారు. అలాగే క్రీడల్లో బాగమైన చెస్ శరీరకమైన అట కాక పోయిన మెదడుకు సంబందించిన కనుక పిల్లల మేదాశక్తి మరింత పెంచుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచు పారిశ్రామిక వేత్త అయిన జిసిఅర్ సూర్యనారాయణరెడ్డి ఎపి యమన్‌జిఓ సంఘం రాష్ట్ర మాజీ ఉపాద్యక్షులు గువ్వల రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రమణ్యేశ్వరుడికి ప్రత్యేక పూజలు

**మద్దికెర,మే 2,ప్రభాతవార్త :** కలియుగ ప్రత్యక్ష దైవం,సంతాన ప్రాప్తి శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం స్వామి వారికి విశేష పూజలు చేశారు. ఉదయం స్వామి వారికి అర్చనలు,పంచామృతాభిషేకాలు,మంగళారతి తదితర పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,భక్తులు పాల్గొని తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. విచ్చేసిన భక్తులకు అన్ని వసతులు కల్పించినట్లు ఆలయ నిర్వాహకులు ఎస్ విజయప్రసాద్ యాదవ్ తెలిపారు.

## ఉసేనమ్మను పరామర్శించిన బీసీ ఇందిరారెడ్డి

**బనగానపల్లెరూరల్,మే2,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని చెరువుపల్లె గ్రామానికి చెందిన సి.పక్కీర్‌సాహెబ్ భార్య ఉసేనమ్మ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు.ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి,రా ష్ట్రథాయ్ బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి మంగళవారం చెరువుపల్లె గ్రామానికి చేరుకుని ఉసేనమ్మ నివాసానికి వెళ్లి ఆమెను పరామర్శించి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఉసేనమ్మ ఆరోగ్యం మెరుగుపడి త్వరగా కోలుకోవాలని బీసీ ఇందిరారెడ్డి ఆకాంక్షించారు.

## జొన్నల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన యాగంటి దేవస్థానం చైర్మన్ తోట బుచ్చిరెడ్డి

**బనగానపల్లె,మే2,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎండీయుల ద్వారా అందిస్తున్న ఉచిత జొన్నల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం మండలంలోని మీరాపురం గ్రామంలో యాగంటి దేవస్థానం ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్బంగా తోట బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల ఆకలి తీర్చడానికి ఎండీయుల ద్వారా వారి ఇంటి వద్దకే రేషన్ సరుకులను అందించడం జరుగుతుందని అందులో భాగంగానే మే నెల నుండి ఉచిత బియ్యంతోపాటు ఒక కేజి నాణ్యమైన జొన్నలను పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యల

**హాలహర్వి,మే 2,ప్రభాతవార్త :** ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని అర్థగేరి వైద్యాధికారి గంగాధర్ ఏఎన్‌ఎంలు,ఆశా కార్యకర్తలకు ఆదేశించారు. మంగళవారం స్థానిక పిహెచ్‌సిలో సీజనల్ వ్యాధులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కురుస్తున్న వర్షాల కారణంగా డెంగ్యూ, మలేరియా,టైఫాయిడ్ తదితర జ్వరాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. కావున ఏఎన్‌ఎంలు,ఆశా కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సి న జాగ్రత్తలను సూచించాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో కరోనా వైరస్ పట్ల తీసుకోవాల్సి న జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆయా గ్రామాల ఏఎన్‌ఎంలు గ్రామాల్లోనే అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. ఆసుపత్రిలో మందుల వివరాలు,ఏఎన్‌ఎంలు,ఆశా కార్యకర్తలు విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో సూపర్‌వైజర్లు ఆయా గ్రామాల ఏఎన్‌ఎంలు,ఆశాలు తదితరులున్నారు.

## రాష్ట్రంలో రాజకీయాలు స్వార్థపరంగా మారాయి

**కర్నూలు న్యూసిటి, మే 2, ప్రభాతవార్తః** కర్నూలు నగరంలో మంగళవారం సోషల్ డెమె క్రటిక్ పార్టీ అఫ్ ఇండియా నగర కమిటీ మీడియా మిత్రులతో కలిసి ఎస్‌డిపిఐ పార్టీలో సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదలుపెట్టారని వెల్లడించారు. మే 1 నుంచి 31వ తేది వరకు రాష్ట్రంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరగనుంది. ఈక్రమంలో కర్నూలు నగరంలో కూడ ఎస్‌డిపిఐ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుంది. నగర వాసులు నాణ్యమైన రాజకీయం, మరియు ఆకలి నుంచి స్వేచ్ఛ భయం నుంచి స్వేచ్ఛ అనే నినాదంతో దేశవ్యాప్తంగా అందరికి న్యాయపరుస్తు మంచి రాజకీయాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో పార్టీ నడుస్తుంది. రాష్ట్రంలో రాజకీయాలు తన స్వార్థపరంగా మారాయి. రాష్ట్రంలో అభివృద్ధి లేదు. వీటన్నింటిని అధిగమించడానికి నగరాన్ని, రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించడానికి ఎస్‌డిపిఐ పార్టీలో చేరి తమ వంతు కృషిచేయాలని నగర అధ్యక్షుడు అష్ఫాక్ హుస్సేన్ తెలిపారు. ఈకార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు అబ్దుల్ సలాం, జలీల్ అహ్మద్, షెక్ షఫీ పాల్గొన్నారు.

## అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి

**నందికొట్కూరు,మే 2,ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా కోట్లాది మంది వ్యవసాయ కార్మికులు, అసంఘటిత కార్మికులు శ్రమ దోపిడికి గురి అవుతున్నారని, శ్రమకు తగ్గ వేతనం ఇవ్వడంలేదని దీనిపై సమగ్ర చట్టం చేయాలని సిపిఎం పార్టీ జిలా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.నాగేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కారయదర్శి పి.వెంకటేఏశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి.పక్కీర్‌సాహెబ్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి నగర్‌లో జెండాను ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతు వ్యవసాయ కార్మికులను, పరిశ్రమల్లోని కార్మికులకు తక్కువ వేతనాలు శ్రమ దోపిడి చేసుకొని లాభాలు గడిస్తున్నాయని, అసంఘటిత కార్మికుల ఓట్లతో అధికారంలోకి వస్తున్న పాలకులు కార్మికులకు సమగ్ర చట్టం చేయడంలేదని ఆరోపించారు. సమగ్ర చట్టం చేయడం వలన 50 ఏళ్ళు నిండిన కార్మికులకు రూ.5 వేలు పెన్సన్ ఇవ్వాలని, ఈఎస్‌ఐ సౌకర్యం, పి.ఎఫ్.సౌకర్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా నాయకులు గోపాలకృష్ణ, ఆర్.జయరాణి, లక్ష్మీదేవి, నారాయణ పాల్గొన్నారు.

## లోన్ యాప్‌లతో మోసపోకుండా ప్రజలను అప్రమత్తం చేయండి ; ఎస్ఐ బీటీ వెంకటసుబ్బయ్య

**గడివేముల, మే02, ప్రభాతవార్త ;** మండలంలోని అన్ని గ్రామాల మహిళా పోలీసులతో మంగళవారం గడివేముల పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ బి.టి. వెంకటసుబ్బయ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో దొంగతనాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అలాగే లోన్‌యాప్‌ల ద్వారా మోసపోకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తనదృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## పిల్లలకు దైవజ్ఞానం చాలా అవసరం

**ఆదోనిలీగల్, మే02, ప్రభాతవార్త ;** ప్రస్తుత సమాజంలో పిల్లలకు దైవజ్ఞానం చాలా అవసరమని సియోనూ మందిర దైవ ప్రసంగీకులు ప్రకాష్‌కుమార్ అన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఎస్‌కేడీ కాలనీలో ఉన్న సియోనూ చర్చిలో పిల్లలకు విరామ బైబిల్ పాఠవాల తరగతులను ఏర్పాటు చేశారు. 2వ రోజులో భాగంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత కాలం పిల్లలు నడవవలసిన తీరును నేర్పినప్పుడే వారు పెద్దలైనప్పుడు మంచి నడవడికను కలిగి ఉంటారన్నారు. విద్యాజ్ఞానంతో పాటు దైవజ్ఞానం, దేవుని యెడల భయం చాలా అవసరమన్నారు. పాటలు, యాక్షన్ సాంగ్స్, కథల ద్వారా శిక్షన ఇచ్చారు. మానవ జీవితానికి ఆధ్యాత్మికత అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘస్థులు, పెద్దలు, వివిధ గ్రామాల నుంచి ప్రజలు, పిల్లలు పాల్గొన్నారు.

## పీడీఎస్‌ఓ స్టూడెంట్ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

**ఆదోనిలీగల్, మే02, ప్రభాతవార్త ;** పీడీఎస్‌ఓ ప్రచురించిన స్టూడెంట్ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ సభ మంగళవారం ఆదోని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సభకు పీడీఎస్‌ఓ డివిజన్ ప్రెసిడెంట్ ఖాదర్ అధ్యక్షత వహించగా, ఆవిష్కర్తగా ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు తిక్కస్వామి, సీనియర్ జర్నలిస్ట్ ప్రసాద్, ఆర్‌సీపీ పొలిటికల్ ఆర్గనైజర్ రాజన్న, రిటైర్డ్ ఏఎస్‌డబ్ల్యూఓ గోవిందప్ప, రిటైర్డ్ తహసీల్దార్ షేక్షావలి, రైతు ఉద్యమ నాయకులు సాయిబాబా, సీనియర్ జర్నలిస్ట్ గౌస్, తెలుగు పండితులు నల్లారెడ్డి, పీడీఎస్‌ఓ జిల్లా కన్వీనర్ తిరుమలేష్ తదితరులు పాల్గొని మాట్లాడారు. నేడు విద్యను కాషాయికరిస్తూ అసలైన చరిత్రను పాఠ్యాంశాల నుంచి తొలగించి అశాస్త్రీయ పాఠ్యాంశాలతో నింపుతున్నారని, విద్యార్థులు ఇటువంటి పుస్తకాలను చదివి పోరాటాల చరిత్రను సరైన కోణంలో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర పాకులు ఆజాదికా అమృత మహోత్సవాల పేరుతో సంబరాలు జరుపుతూ దేశభక్తిని ప్రచారం చేస్తున్నారన్నారు. దీని నుంచి విద్యార్థులు బయటపడి జాతీయోద్యమం యొక్క పోరాట స్పూర్తితో దేశంలోని సమస్యలపై పోరాడాలని, అందుకోసం ఇటువంటి పుస్తకాల అధ్యయనం తప్పనిసరి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌ఓ పట్టణ నాయకులు నాసీమ్, ఇస్మాయిల్, నిఖఖత, రంగస్వామి, సుధాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శ్రీదేవమ్మను కలిసిన తుగ్గలి మోహన్‌రెడ్డి

**తుగ్గలి,మే 2,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తుగ్గలికి చెందిన మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి మనవడు, వైసిపి సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తుగ్గలి మోహన్‌రెడ్డి ఎమ్మెల్యే శ్రీదేవమ్మను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల తుగ్గలి మోహన్‌రెడ్డికి వైసిపి సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా వైసిపి అధిష్టానం ఎంపిక చేశారు. దీంతో ఆయన ఎమ్మెల్యే శ్రీదేవమ్మను మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఆయన తెలిపారు. వైసిపి నాయకులు ఎర్రగుడి రామచంద్రరెడ్డి,తుగ్గలి చంద్రశేఖర్‌రెడ్డి,రాతన ఉమామహేశ్వర్‌రెడ్డి,జొన్నగిరి గుంత రఘు,రామలింగయ్య పల్లి వడ్డే వెంకటరాముడు తదితరులున్నారు.

## పగిడ్యాలలో డ్రైనేజికి అడ్డంగా ఉన్న కంపచెట్లను తొలగించేందుకు శ్రీకారం

**పగిడ్యాల,మే 2,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పగిడ్యాల డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం సమీపంలో ఉన్న ఎస్సీ కాలనీలో డ్రైనేజి కాల్వకు అడ్డంగా కంపచెట్లు ఉన్నాయి. దీంతో డ్రైనేజి కాల్వలో మురుగునీరు నిల్వవుండటంతో అపరిశుభ్రంగా తయారై దుర్గంధంవెదజల్లుతుంది. దీంతో స్పందించిన మండల విస్తరణాధకారి పుల్లయ్య, సర్పంచ్ పెరుమాలశేషన్న, పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి గ్రామపంచాయతీ సిబ్బందిచేత ఏపుగా పెరిగి డ్రైనేజికాల్వకు అడ్డంగా ఉన్న కంపచెట్లను తొలగించేందుకు మంగళవారం శ్రీకారం చుట్టారు. స్థానికంగా ఉన్న కాలనీవాసులు కూడా సహకారం అందించారు. కంపచెట్లను తొలగించేందుకు చర్యలు చేపట్టడంతో కాలనీవాసులు అధికారులకు, సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజల రక్షణకే సేవా యాప్

**హొలహర్వి,మే 2,ప్రభాతవార్త :** ఏపి పోలీస్‌సేవా యాప్‌తో ఇంటి నుంచే పోలీస్ సేవలు పొందవచ్చని ఈ యాప్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏఎస్ఐ ఇంద్రుడు అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మహిళా పోలీసులకు సేవాయాప్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపి పోలీస్ సేవా యాప్ ద్వారా ప్రజలు 84రకాల సేవలు పొందవచ్చన్నారు. ఇందులో ముఖ్యంగా ఫిర్యాదు,ఎఫ్ఐఆర్,స్టేటస్,వెరిఫికేషన్,పబ్లిక్ లీగల్ ఇన్‌ఫర్మేషన్,పర్సన్ సర్చ్, ఈ చలానా,హౌస్ మానిటరింగ్,పోలీస్‌డైరీ తదితర సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. ప్రజలు స్టేషన్‌కు వెళ్లకుండ ఇంటి వద్ద నుంచే ఏపి పోలీస్ సేవా యాప్ ద్వారా ఫిర్యాదు లేదా ఏదైన విషయంపై సమాచారం ఇవ్వవచ్చన్నారు. ఈ సమాచారం సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిన తక్షణమే పోలీసులు తగిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. పోలీస్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసి సత్వర న్యాయం అందించేందుకు వీలుగా ప్రభుత్వం ఈ యాప్‌ను ప్రవేశపెట్టిందన్నారు. స్మార్ట్‌ఫోన్ కలిగివున్న ప్రతిఒక్కరు గూగుల్ ప్లేస్టోర్‌లోకి వెళ్లి పోలీస్ సేవా యాప్‌ను ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ యాప్ గురించి ప్రతి గ్రామంలో గ్రామ సభలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తామన్నారు. పోలీసులు గోవర్ధన్,శ్రీనివాసులు,జీఎంఎస్‌కెలు శాంతి,రేవతి,అచ్చమ్మ,లావణ్య, వాణి తదితరులున్నారు.

## అన్నీ ఉన్న నాయకుల సిఫారసులు కావాలన్న పంచాయతీ కార్యదర్శి

**మద్దికెర,మే 2,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో అధికారులు ప్రజలకు సేవ చేయడానికి బదులు పార్టీ నాయకులకు సేవ చేస్తూ సమస్యలను గాలికి వదిలేస్తున్నారు. ప్రజలు ఇచ్చిన అర్జీలతో కాలయాపన చేయడంతో పాటు మండలంలో అధికార పార్టీ మేజర్ నాయకుల పేర్లు కానీ పనులు చేయమంటూ పంచాయతీ కార్యదర్శి హుకుం జారీ చేశారని ఇంటి నెంబర్ కోసం అర్జీ పెట్టుకున్న భాదితుడు చంద్రశేఖర్‌రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ గత 18సం॥ల నుండి తూర్పు గ్రూపులోనే సర్వేనంబర్ 340రేకుల షెడ్డు వేసుకుని జీవనం కొనసాగిస్తున్నానని 25సం॥లో 40-30అడుగుల స్థలం పట్టాతో పాటు పొజిషన్ సర్టిఫికేట్ అధికారులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అధికారిపై ఎలాంటి ఒత్తిడి చేయకుండ పాలక మండలి సమావేశంలో ప్రత్యేకించి భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని సంబోధించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇదే అధికారి కరోనా సమయంలో అనేక మంది ఇతర ప్రదేశాల్లో మరణించినప్పటికీ ఇక్కడ మరణించినట్లు డెత్ సర్టిఫికేట్లు మంజూరు చేయడమే కాక ఒక వార్డులో ఉన్న ఇంటికి మరొక వార్డులో ఇంటి నంబరు కేటాయించడం కూడా జరిగిందన్నారు. పౌరులు హక్కులకు భంగం కలిగించడమే కాక సలాం కొట్టి నాయకులకు చక్కగా పనులు చేసి సమకూరుస్తున్నారన్నారు. సమాచార చట్టం అధికారి అయినప్పటికీ హక్కులు, విధులు తెలియకుండానే వ్యవహరిస్తున్నారన్నారు. ఒక రికార్డును పరిశీలించడానికి వెళ్లగా ఎన్నిరోజులు నీవు రికార్డు పరిశీలించడానికి వస్తావు అనడం ఆయనకు హక్కులు తెలియవని తెలుస్తుందన్నారు. అదేవిధంగా గతంలో పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహించి వేరే ప్రదేశాలకు వెళ్లిన ఉద్యోగస్తులను కూడా నాయకులు చెప్పినట్లే ఇక్కడికి పిలిపించడం జరిగిందన్నారు. పంచాయతీ కార్మికుల మేస్త్రి నాయకులు చెప్పిన మాట వినడంలేదంటూ వివిధ ఆరోపణలతో తొలగించడానికి అలిగేషన్ పెట్టగా నిజాలు నిర్భయంగా తెలియజేసి ఉన్న స్థానంలోనే విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ఆధ్వర్యంలో మండలం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుంటే కొందరు గిట్టని నాయకులు పార్టీకి చెడ్డ పేరు తేవడంతో పాటు కార్యకర్తల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారు తెలియజేశారు.

## 10లీటర్ల నాటుసారా స్వాధీనం

**హొలహర్వి,మే 2,ప్రభాతవార్త :** మండల పరిధిలోని గుండ్లకొండ గ్రామానికి చెందిన సున్నపు రాజు అనే వ్యక్తి నుంచి పదిలీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ భూపాలుడు మంగళవారం విలేకర్లకు తెలిపారు. తనకున్న మోటార్ సైకిల్‌పై నాటుసారాయిని తీసుకువచ్చి గ్రామంలో అమ్ముతున్నాడని మరియు మట్కా రాస్తున్నాడన్న సమాచారం తెలుసుకుని తనతో పాటు తమ సిబ్బందితో కలిసి అతనిని అరెస్టు చేసి ఆ వ్యక్తి వద్ద నుండి 10లీటర్ల నాటుసారా,ఒక మోటార్ సైకిల్ ఏపి 21సిసి 0990,రూ.1450ల నగదు,ఆండ్రాయిడ్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు. ఈకేసులోని రెండవ ముద్దాయి హోటల్ హుస్సేన్ పీరా పరారీలో ఉన్నాడన్నారు. నాటుసారా విక్రయంలో పట్టుబడిన నింధితుడిని రిమాండ్ నిమిత్తం పత్తికొండ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచామన్నారు.

## నందీశ్వర స్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,మే02,ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం మంగళవారంనాడు ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరస్వామికి(శనగల బసవన్న స్వామివారికి)విశేషార్చనలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది.ప్రదోశకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరిగింది.ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌబాగ్యాలతో విలసిల్లాలని ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,పాడి సమృద్ధిగా ఉండాలని అన్ని సామాజికవర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండింతులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది.అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతి పూజను జరిపించబడింది.ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ మరియు మల్లికగుండంలోని శుద్దజలంతో అభిషేకం నిర్వహించారు.తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించడం జరిగింది.తరువాత నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరిగింది.చివరగా స్వామికి నివేదన సమర్పించబడింది.

## ఎస్‌సి,ఎస్‌టి కేసుల్లో నష్టపరిహారం అందించడంలో తహశీల్దార్ నిర్లక్ష్యం

**పత్తికొండ,మే 2,ప్రభాతవార్త :** ఎస్సి,ఎస్టి కేసుల్లో భాదితులకు నష్టపరిహారం అందించడంలో తహశీల్దార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని భాదితులు ఆరోపిస్తున్నారు. పత్తికొండ మండలంలో ఉన్న ఎస్సి,ఎస్టి కేసుల్లో భాదితులకు నాలుగు నెలలు కావస్తున్నా పరిహారం అందించడం లేదన్నారు. ఎస్సి,ఎస్టి కేసుల ఫైల్లు పై అధికారులకు తెలియజేయకుండ వారికి నష్ట పరిహారం రాకుండ పత్తికొండ తహశీల్దార్ అడ్డుపడుతున్నాడని భాదితులు మండిపడుతున్నారు. ఎస్సి,ఎస్టిలకు అండగా నిలవాల్సిన తహశీల్దార్ ఇలా వ్యవహరించడంలో అంతర్యమేమిటని పలువురు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తహశీల్దార్‌పై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని భాదతులు కోరుతున్నారు.

## 6న కొత్తపల్లి మండల సర్వసభ్య సమావేశం

**కొత్తపల్లి,మే 2,ప్రభాతవార్త:** ఈ నెల 6వ తేదీన మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షురాలు కుసుమలత అధ్యక్షతన జరుగుతుందని ఎం.పి.డి.ఓ. మేరీ తెలిపారు. మంగళవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతు ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే సర్వసభ్య సమావేశానికి మండ ప్రజా ప్రతినిధులు హాజరవుతారని కావున అన్ని శాఖల అధికారులు అభివృద్ధి నివేదికతో పాటు పూర్తి సమాచారం హాజరు కావాలని ఆమె తెలిపారు.

## ఎస్ఎస్‌ట్యాంకు సిపేజీ నీరు దళిత రైతుల పొలాల్లోకి

**హాళగుంద,మే 2,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలోని కడ్లేమాగి వద్ద ప్రజలకు తాగునీరు అందించడానికి సమ్మర్‌స్టోరేజ్ ట్యాంక్‌ను నిర్మించారు. అయితే ఈ సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నుండి వచ్చే సిపేజ్ వాటర్‌తో దళిత రైతుల పొలాల్లో చేరి విషపునీరుగా మారుతున్నాయని రైతులు కన్నీరు పెడుతున్నారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నుండి లీక్ అవుతున్న సిపేజి వాటర్ రైతుల పంటపొలాల్లో సుమారు అర అడుగు మేర నీరు నిలబడి చిన్నపాటి చెరువును తలపిస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏడాది పొడవునా నీరు నిలబడి భూమి ఆరకపోవడంతో ఏ విధమైన ఆరుతడి పంటలు సాగు చేయడానికి పనికి రాకుండ పోయాయన్నారు. అంతేకాకుండ నిల్వ నీటితో ఈ భూములలో పిహెచ్ విలువ పెరగడంతో పాటు లవణాల శాతం కూడా పెరిగి క్షారా భూములుగా మారిపోయి పంటపండని భూములుగా తయారయ్యాయన్నారు. దళిత రైతులు హరిజన మల్లయ్యకు చెందిన 5.85ఎకరాల విస్తీర్ణం కలిగిన పట్టా భూమి,హరిజన సిద్దమ్మకు చెందిన 2.89ఎకరాల పట్టా భూమి,దేవదాసి మహిళ హరిజన తిప్పమ్మకు చెందిన 2.76ఎకరాల ల్యాండ్ సీలింగ్ భూమి ఈ సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు సిపేజీ నీటితో పంటలు పండని భూములుగా మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హొళగుంద గ్రామ ప్రజల దాహార్తిని తీర్చడానికి అప్పటి ఎమ్మెల్యే నీరజారెడ్డి కృషితో నిర్మాణానికి నోచుకున్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు అధికారులు,కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో దళిత రైతులను నిలువునా ముంచిందని వాపోయారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు అంచనాలు రూపొందించిన ఇంజనీర్లు ట్యాంకు నిర్మాణం అనంతరం వచ్చే సిపేజీ నీటిని పరిగణలోకి తీసుకుని దానివల్ల చుట్టుపక్కల రైతులకు కలిగే నష్టాన్ని అంచనా వేయకపోవడ, నష్టం జరిగే రైతుల నుంచి భూములను సేకరించి పరిహారం అందించేలా చర్యలు రూపొందించకపోవడం,ఎస్ఎస్‌ట్యాంకు నిర్మాణాన్ని పర్యవేక్షించిన ఇంజనీర్లు ట్యాంకు చుట్టూ సిపేజీ నీటిని పక్కకు మళ్లించి కాలువ నిర్మాణాన్ని చేయించకపోవడం,ఎస్ఎస్‌ట్యాంకును నిర్మించిన కాంట్రాక్టర్ మెయింటెన్స్‌లో భాగంగా ట్యాంకు చుట్టూ కాలువను నిర్మించకపోవడం అక్కడున్న భూములకు శాపంగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2005లో ఎస్ఎస్‌ట్యాంకు నిర్మాణాన్ని చేపట్టగా 2017 నుంచి రైతులకు సిపేజీ నీటితో పంటలు పండకుండ పోయాయన్నారు. తమకు జరిగిన నష్టాన్ని వివరిస్తూ సంబంధిత దళిత రైతులు అధికారుల చుట్టూ,కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా వారి సమస్యకు పరిష్కార మార్గం లభించే పరిస్థితి కనిపించకపోవడం గమనార్హం. ఎస్ఎస్‌ట్యాంకు నుంచి నీరు సిపేజీగా లీక్ అవుతుందని సంబంధిత ఆర్‌డబ్ల్యుఎస్,ఇంజనీరు ఉన్నతాధికారులకు లేఖను రాసి సమస్యకు పరిష్కారం చూపాలని,నష్టపోయిన రైతుకు పరిహారం అందించాలని కోరగా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. భూసార పరీక్షలు చేయించాలని రైతులను తిప్పి పంచించారన్నారు. అధికారుల సూచనతో కృషి విజ్ఞాన కేంద్రం బనవాసి శాస్త్రవేత్తలతో మట్టి నమూనాలు పరిశీలించి భూసార పరీక్షలు చేసి భూమిలో పిహెచ్ శాతం ఎక్కువగా ఉందని అదేవిధంగా భూమిలో లవణాల శాతం పెరిగిందని దృవీకరించడం జరిగిందన్నారు. ఎస్ఎస్‌ట్యాంకు సిపేజీ నీరు నిల్వ ఉండడంతో భూమిలో క్షార లవణాలు పెరిగి ఆ పంట పొలాలు పంటసాగు చేయడానికి పనికిరావని మండల వ్యవసాయాధికారి దృవీకరించారు. సంబంధిత డివిజనల్ ఇంజనీరు అధికారి జరిగిన నష్టానికి తాము పరిహారం ఇవ్వలేమని పరిహారం ఇచ్చే అంశం తమ పరిధిలో లేదని రాష్ట్ర స్థాయి అధికారులు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని చెబుతుండడంతో తమకు న్యాయం జరిగే పరిస్థితి లేదని రైతులు లబోదిబో మంటున్నారు. ప్రజలకు తాగునీటిని అందించే సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు అధికారుల నిర్లక్ష్యంతో దళిత రైతుల భూములను పంట పండని భూములుగా మారుస్తున్న పరిస్థితిపై దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఎస్ఎస్‌ట్యాంకు వల్ల అణగారిన వర్గాలకు చెందిన రైతుల భూములు పంటలు పండని భూములుగా పాడైపోయి రైతులు నష్టపోతున్నందున వారికి పంటలు పండని ఏడాది నుండి పంట నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్యంతో పంటలు పండని విధంగా క్షార లవాణాలు ఎక్కువై పాడైపోయిన భూములకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని రైతులు,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వెంకటేష్ మాదిగలు కోరుతున్నారు.

## బైక్ మిస్సింగ్

**శిరివెళ్ల, మే 2, ప్రభాతవార్తః** మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన వైయస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వైస్ ప్రసిడెంట్ బి తిరుపతిరెడ్డికి చెందిన మోటార్‌సైకిల్ మిస్సింగ్ అయినట్లు పేర్కొన్నారు. ప్రతిరోజు లాగానే సోమవారం రాత్రి తన నివాసం ఎదురుగా మెయిన్ గేటు ముందు సిసి రోడ్డుపై ఏపీ21బివై 2515 ఎక్స్ఎఫ్ డిలక్స్ మోటార్ సైకిల్ పార్కింగ్ చేసి ఇంట్లో కాంపౌండ్‌వాల్‌లో నిద్రించే వారని తెల్లవారి ఉదయం నిద్రలేవగానే బయట సిసి రోడ్డుపై ఉన్న బైకు కనిపించలేదన్నారు. బం ధుమిత్రులు, గ్రామస్థులను విచారించినా తన బైకు అచూకి లభించలేదని తిరుపతిరెడ్డి అవేదన వ్యక్తం చేశారు.

## బస్సును ఢీకొన్న బోలేరో వాహనం - తప్పిన ప్రమాదం

**మహానంది, మే 2, ప్రభాతవార్తః** మహానంది మండలం గాజులపల్లె గ్రామం వద్ద పెట్రోల్ బంకు సమీపంలో బోలెరో-బస్సు ఢీకొనాన్నయి. నంద్యాల వైపు వెళ్తున్న బస్సును బోలెరో వాహనం ఢీకొంది. ఈసంఘటనలో ఎలాంటి ప్రమాదం చోటుచేసుకోకపోవడంతో స్థానిక ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. నిరంతరం రద్దీగా ఉంటే నంద్యాల-గిద్దలూరు ప్రధాన రహదారిలో ఎటువంటి నష్టం జరగకపోవడంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు.

## కుంభాభిషేకం, కలశ ప్రతిష్ట వైభవంగా నిర్వహిస్తాం

**మహానంది, మే 2, ప్రభాతవార్తః** ప్రముఖ శైవక్షే త్రమైన మహానందిలో కుంభాభిషేకం వైభవంగా నిర్వహిం చేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మన్ కొమ్మామహేశ్వర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం దేవస్థానం కార్యాలయం నందు ఈఓ, చైర్మన్ అధ్వర్యంలో వేదపండితులు, అర్చకులు ఆలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. వచ్చేమాసంలో నిర్వహించే కుంభాభిషేకం, కలశ ప్రతిష్టలు అందరి సహకారంతో విజయవంతం చేసేందుకు ఈసమావేశాన్ని ఏర్పాటుచేసినట్లు ఈఓ తెలిపారు. ఇందుకోసం ప్రత్యేక కమిటీలు ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షించి త్వరితగతిన అన్నికార్యక్రమాలు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్షేత్రానికి తరలివచ్చే భక్తులకు అన్నదానంలో ఎలాంటి ఇబ్బందులకు లేకుండా ప్రతిఒక్కరికి అన్నదానం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. వైదికంగా చేయాల్సిన పనులు ఆలయ వేదపండితులు రవిశంకర్ అవధాని, జనార్ధన్‌శర్మ, అర్చక బృందం సహకారంతో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సమన్వయంతో నిర్వహించాలని తెలిపారు. మహానంది క్షేత్రానికి సంబంధించి కుంభాభిషేకానికి, కలశప్రతిష్టకు విస్తృతంగా ప్రచారం కల్పించి క్షే త్రానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. కంచికామకోటి ఫితాధిపతి త్వరలోనే ఒక తేదిని ప్రకటిస్తారని వేదిపండితులు తెలిపారు. ఇంజనీరింగ్‌కు సంబంధించిన పనులు ప్రారంభించేందుకు త్వరలోనే షార్టు టెండరు ద్వారా పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని ఆలయ అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ ట్రస్ట్‌బోర్డు మెంబర్లు, ఆలయ అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి దేవర

**మహానంది, మే 2, ప్రభాతవార్తః** మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో పెద్దమ్మతల్లి దేవర వైభవంగా నిర్వహించారు. గ్రామంలో 13 సంవత్సరాల అనంతరం పెద్దమ్మతల్లి దేవర జరుపుకోవడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తులు బోనాలతో తరలివచ్చి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. తెల్లవారుజాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మహానంది ఎస్ఐ నాగేంద్రప్రసాద్ అధ్వర్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు.

## తోగర్చేడులో దొంగతనం

**పాణ్యం, మే 2, ప్రభాతవార్తః** మండలంలోని తోగర్చేడు గ్రామంలో దొంగతనం జరిగిందని పోలీసులు తెలిపారు. వివరాల మేరకు తోగర్చేడు గ్రామానికి చెందిన చాకిరెడ్డి అంజన్‌కుమార్‌రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి గత ఏప్రిల్ నెల 29వ తేదిన అన్నవరం సత్యనారాయణస్వామిని దర్శించుకునేందుకు వెళ్లారు. తిరిగి వచ్చి చుసేసరికి బీరువా తలుపులు తెరిచి ఉన్నాయి. 25 తులాల బంగారు, రూ.2.10 లక్షలు నగదు దొంగలు దోచుకెళ్లినట్లు బాధితుడు చాకిరెడ్డి అంజన్‌కుమార్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నవమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం

**నంద్యాల టెక్కె, మే 2, ప్రభాతవార్తః** రాష్ట్ర అభివృద్ధి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని రాష్ట్ర తెదేపా బిసి అధికార ప్రతినిధి గోవిందనాయుడు పేర్కొన్నారు. మంగళవారం నంద్యాలపట్టణం 10వ వార్డులోని 31,72 బూత్ నంబర్లలోని ఇంటింటి పర్యటన చేపట్టారు. ఇందులో భాగంగా హౌస్ మ్యాపింగ్, ఓటరు వేరిఫికేషన్ చేస్తు రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబును గెలిపించాలని ప్రజలను కోరారు. ఈసందర్భంగా గోవిందనాయుడు మాట్లాడుతూ తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు పిలుపుమేరకు తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతిఇంటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ప్రజలను కలిసి వైకాపా ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న భాదలను వివరించి ఈ బాధల నుంచి విముక్తి పొందలాంటే ఆది కేవలం తెలుగుదేశం పార్టీ ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని వివరించినట్లు ఆయన తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకునేందుకు ప్రతికార్యకర్త కృషిచేసి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేసేందుకు ధ్యేయంగా పనిచేయాలని గోవిందనాయుడు తెలిపారు. ఈకార్యక్రమంలో వార్డు బూత్ కన్వీనర్లు మహేశ్వర్‌రెడ్డి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే ఇంటర్ పరీక్షలకు అఖరుతేది

**నంద్యాల విద్య, మే 2, ప్రభాతవార్తః** ఇంటర్ పరీక్ష తప్పిన విద్యార్థులు మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులకు పరీక్ష ఫీజు కట్టడానికి ఈనెల 3న అఖరుతేదిగా నిర్ణయించబడిందని ఆర్ఐఓ గురువయ్యశెట్టి తెలిపారు. ఫెయిల్ అయిన విద్యార్థులు, ఇంప్రూవ్‌మెంటు రాయదలుచుకున్న విద్యార్థులు పరీక్ష ఫీజును చెల్లించాలి.పరీక్షలు సప్లమెంటరీ పరీక్షలు ఈనెల 24వ తేది నుంచి జూన్ 1 వరకు నిర్వహించబడునని గతంలో ఇంటర్మీడియట్ బోర్డు సెక్రెటరీ శేషగిరిబాబు ఉత్తర్వులు జారీచేసి ఉన్నారు. ఈమేరకు పరీక్ష రాయడానికి దరఖాస్తుచేసుకోవాల్సిన అభ్యర్థులు అప్లికేషన్ ఫీజుతో పాటు జనరల్‌కోర్సులకు రూ.510లు, ఒకేషనల్ కోర్సు, ప్రాక్టికల్ కొరకు రూ.720లు, బ్రిడ్జికోర్సు కొరకు బైపిసి విద్యార్థులు రూ.155లు చెల్లించాల్సి ఉంటుంది. రెండవ సంవత్సరం విద్యార్థులు రూ.720లు ఫీజుల చెల్లించాలి. మొదటి, రెండవ సంవత్సరం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు రూ.1230లు చెల్లించాలి. అన్‌లైన్ ద్వారా ప్రిన్సిపాల్స్ 4వ తేదిలోపల బోర్డు అఫ్ ఇంటర్మీడియట్‌కు చెల్లించాల్సిఉంటుంది. ఈఫీజును తిరిగి పొడిగించే పరిస్థితి లేదని ఈఅవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఘనంగా పెద్దమ్మ జాతర

**ఉయ్యాలవాడ,, మే 2, ప్రభాతవార్తః** మండలంలోని మాయలూరు గ్రామంలో మంగళవారం పెద్దమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పెద్దలు, సర్పంచ్ సాయిరెడ్డి, వైస్‌సర్పంచ్ షెక్షావలిరెడ్డి (బుజ్జి)లు పెద్దమ్మ దేవతకు ప్రత్యేక అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని అన్ని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామమంతా పండుగవాతావరణం నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ సత్యనారాయణ గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## 2వ విడత పేద విద్యార్థులకు ఆర్టీఐ యాక్టు ప్రకారం దరఖాస్తుకు ఆహ్వానం

**నంద్యాల విద్య, మే 2, ప్రభాతవార్తః** జిల్లాలో దారిద్ర్యరేఖకు దిగువ వున్న విద్యార్థులకు 2023-24 సంవత్సరంలో ప్రైవేట్ పాఠశాలల్లో 1 తరగతిలో ఉచిత అడ్మిషన్‌కోసం విద్యాహక్కు చట్టం 2009 మేరకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎం అనురాధ తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ కమిషనరు ఎస్ సురేష్ కుమార్ మంగళవారం ఉత్తర్వులు ఆర్సినం. ఈఎస్ఈ02-19/27/2023 జిఎస్‌జిఆర్-1-పార్టు-7 ప్రకారం తిరిగి రెండవ విడత ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. జిల్లాలో అన్ని ప్రైవేట్‌పాఠశాలల్లో సుమారు 3775 ఖాళీలున్నట్లు గుర్తించారు. వీటిలో మొదటి విడతగా కేవలం 300 లోపు ధరఖాస్తులు మాత్రమే వచ్చాయి. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రైవేట్ పాఠశాలల్లో విద్యాహక్కు చట్టం ప్రకారం 1 తరగతి అడ్మిషన్లు పొందేందుకు రెండవ విడతగా ఈనెల 6వ తేది నుంచి ధరఖాస్తులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 15 లోపల విద్యార్థులు అన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.విద్యార్థులు వారి తల్లిదండ్రులు ధరఖాస్తు చేసుకున్న వాటి ప్రకారం ఈనెల 20వ తేదిలోపల డేటాను పొందుపరచాలన్నారు. 22వ తేదిన లాటరీ పద్దతిలో ఎంపిక చేస్తారు. ఎంపికైన విద్యార్థులు 24వ తేది నుంచి ఈనెల 28 లోపల వారి పాఠశాలల్లో అడ్మిషన్లలో చేరాల్సి ఉంటుంది.ఈఅవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## జమీయాత్ ఉలామ హిందూ సంస్థ సేవలు ప్రశంసనీయం

**నంద్యాల క్రైం,, మే 2, ప్రభాతవార్తః** జమియాత్ ఉలామ హిందూ సంస్థ అధ్యక్షులు మౌలాన ఖలీల్ అహమ్మద్ అధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి కొనియాడారు. మంగళవారం పట్టణానికి చెందిన 10 మంది నిరుపేద కుటుంబాలకు పెళ్లిళ్లకు కావాల్సిన బీరువాలను ఎమ్మెల్యే శిల్పా, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, శాంతినికేతన్ స్కూల్ చైర్మన్ సుధాకర్,డా.శ్రీనివాసరావు, డా.మహబూబ్‌బాష చేతుల మీదుగా బీరువాలు పంపిణి చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జమియాత్ ఉలామ హిందూ సంస్థ అధ్యక్షులు మౌలాన ఖలీల్ అహమ్మద్ అధ్వర్యంలో 1000 పెళ్లిళ్లకు కావాల్సిన బీరువాలను పవిత్ర ఖురాన్ అందజేయడం జరిగిందని తెలిపారు. సమాజంలో మనం బ్రతకడమే కాకుండా మనతోపాటు పదిమందిని బ్రతికించేందుకు పాటుపడాలని పిలుపునిచ్చారు. తన తండ్రి శిల్పా మోహన్‌రెడ్డి సేవాసమితి ద్వారా వేలాది మంది నిరుపేదలకు సేవలను చేస్తున్నారని గుర్తుచేశారు. కేవలం రాజకీయ కోణంతో ఎన్నికల ముందు మాత్రమే చేయడం కాదని పేర్కొన్నారు. కరోనా కష్టసమయంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రజలకు నిరభత్యరంగా సేవలు అందించిన ప్రతిఒక్కరిని గుర్తుపెట్టుకోవాలన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేయాలని కోరారు. కార్యక్రమంలో 12 వార్డు కౌన్సిలర్ శ్యాంసుందర్‌లాల్, మౌలాన మహబూబ్‌బాష, మహమ్మద్ రఫీ, గన్ని కరీమ్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**కర్నూలు మున్సిపల్, మే 2, ప్రభాతవార్తః** జిల్లాలో అకాల వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు లక్ష రూపాయల ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని ఏపీ రైతు సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈసందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జగన్నాధం మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గత రెండు మూడు రోజుల నుంచి అధిక వర్షాలు కురుస్తున్నాయి. దీంతో రైతుల పంటలు బాగ దెబ్బతిని రైతులక అపార నష్టం జరిగింది. మామిడి, మిరప, మొక్కజొన్న మొదలైన పంటలు దెబ్బతిన్నాయి. ఈవర్షాల వల్ల కల్లాల్లో అరబోసిన ఎండుమిర్చి తడిసిపోయింది. వీటిని గిట్టుబాటు ధరకు వ్యాపారస్థులు కొనుగోలు చేయరు. రైతులక ఉ ఇంత అపార నష్టం జరిగినా సంబంధిత వ్యవసాయ అధికారులు, తహశీల్దార్‌లు, రైతుభరోసా అధికారులు రైతులను పరామర్శించి వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించలేదు. వర్షాలలో పంటలు తడువకుండా ఉంచడానికి టార్పాళ్లు కవర్లు రైతులకు అందజేయాలి. మిరప పంట సాగుచేసిన రైతులు ఎకరాకు రూ.2 లక్షల వరకు పెట్టుబడి పెట్టారు. తక్షణమే మండలస్థాయి అధికారులు సచివాలయ అధికారులు గ్రామాల్లో పర్యటించి నష్టపోయిన పంటలను అంచనా వేసి నష్టపోయిన రైతులను అదుకోవాలన్నారు. చేతికి వచ్చిన పంటలు కళ్ళముందే నాశనమయినా కలెక్టరు, జెడిఏలు ఏమాత్రం స్పందించడం లేదని వెంటనే నష్టపరిహారం అందించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి, సహాయ కార్యదర్శి మహేష్, కార్యవర్గ సభ్యులు బీసన్న, బాబయ్య నీలకంఠ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రుల రాజధాని ఏదో ముఖ్యమంత్రి ప్రకటించాలి

**నంద్యాల టెక్కె, మే 2, ప్రభాతవార్తః** ఆంధ్రులకు ఇంతవరకు రాజధాని ఏదో ప్రజలకు తెలియదని కనీసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అయినా రాజధాని ఏదో ప్రజలకు తెలపాలని సిపిఐ (ఎంఎల్) ఆర్ఐ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ ప్రశ్నించారు. రాజధాని అంటూ లేని రాష్ట్రం ఏదైనా ఉంది అంటే ఆది కేవలం ఆంధ్రప్రదేశ్ మాత్రమే అని అందుకు కారణం ముఖ్యమంత్రి తీసుకుంటున్న నిర్ణయాలే అందుకు కారణం అన్నారు. ఏవరైనా రాజధాని గురించి అడిగితే సమాధానం చెప్పలేక ప్రజలు, అధికారులు బిక్కమొహాలు వేస్తున్నారన్నారు. రాజధాని లేని ప్రాంతంలో ప్రజాప్రతినిధులు అర్బాటాలతో ప్రచారాలు నిర్వహిస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. నాలుగు సంవత్సరాల పాలనలో ముఖ్యమంత్రి జనగ్‌మోహన్‌రెడ్డి రాజధాని లేకుండా పాలన చేయడం విడ్డూరంగా ఉందని ఈఘనతసాధించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే రాజధాని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

## చెంచుగూడెంలలో ప్రాథమిక సౌకర్యాలపై బాధ్యత తీసుకోండి

-రూ. 40 లక్షలు గుర్తించిన పనులకు ఎంపీ ల్యాండ్స్ మంజూరు



**నంద్యాల, మే 2, ప్రభాతవార్తః** నంద్యాల జిల్లా పరిధిలోని 42 చెంచు గూడెంలకు నియమించిన దత్తత అధికారులు తనిఖీలు నిర్వహించి గుర్తించిన ప్రాథమిక సౌకర్యాల కల్పనకు సంబంధిత అధికారులు చెంచుగూడెంలో అభివృద్ధికి బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ అదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని విసి కాన్ఫరెన్స్‌హాల్‌లో చెంచు గూడెంలలో వసతి సదుపాయాల కల్పనపై దత్తత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఐటిడిఏ పిడి రవీంద్రనాథ్‌రెడ్డి, ఎపిడి మురళీ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలోని 14 మండలాల్లో 42 చెంచుగూడెంలలో తాగునీరు, విద్యుత్, టాయిలెట్లు, సిసి రోడ్లు, డ్రైనేజి తదితర వసతులు కల్పించాలని అదేశించారు. చిన్నకొట్టాల చెరువు, బైర్లూటి, నారపురెడ్డి కుంట, గాజులపల్లె మెట్ట తదితర 9 చెంచుగూడెంలలో తాగునీటికి సంబంధించిన బోర్లమరమ్మత్తులు, ఆర్వోప్లాంట్లు, సోలార్ కనెక్షన్, విద్యుత్ స్థంబాలు, వీధి దీపాలు తదితర పనులకు ఎంపీ ల్యాండ్స్ కింద రూ.40 లక్షల మంజూరుకు ప్రతిపాదనలు సిద్దం చేయాలని సిపిఓ వేణుగోపాల్‌ను అదేశించారు. చెంచుగూడెంలలో 2170 గృహాల నిర్మాణాలకు అనువుగా ఉన్నాయని 651 ఇళ్లను గ్రౌండింగ్ చేయాలన్నారు. 16 గిరిజన ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రూ.9.8 లక్షలతో 6 బెడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టరు వివరించారు. ఎదురుపాడు, 80 బన్నూరు గ్రామాల్లో 24 వ్యవసాయ బోర్లకు ప్రతిపాదనలు తయారు చేయాలని డ్వామా పిడిని అదేశించారు. చెంచుగూడెంలో 88 రేషన్‌కార్డులకు గాను కేవలం 4 మాత్రమే పూర్తికావడంపై సివిల్ సప్లయి అధికారిపై అగ్రహం వ్యక్తం చేశారు. ఆ అధికారికి షోకాజ్ నోటీసు జారీచేయాలని ఐటిడిఏ పిఓను అదేశించారు. పెండింగ్‌లో ఉన్న అధార్‌కార్డులు, ఆరోగ్యశ్రీకార్డులు, పెన్షన్ జారీకి చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఆరోగ్యాన్ని కాపాడాలని డిఎంఅండ్‌హెచ్ఓను అదేశించారు.

# యువగళం పాదయాత్రను విజయవంతం చేద్దాం

- 4వ తేదీ నుంచి పాణ్యం నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర
- భారీ స్థాయిలో యువగళం పాదయాత్రలో పాల్గొందాం
- టీడీపీ నంద్యాల పార్లమెంట్ అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి

**గడివేముల, మే02, ప్రభాతవార్త ;** ఈనెల 4వ తేదీన పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం రేమడూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర ప్రవేశిస్తున్న సందర్భంగా మంగళవారంనాడు మండలకేంద్రమైన గడివేములలోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ పార్టీ నంద్యాల పార్లమెంట్ అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన నాయకులకు, కార్యకర్తలకు యువగళం పాదయాత్ర గురించి దిశ నిర్దేశం చేశారు. నారా లోకేష్ పాదయాత్రకు మండలం నుంచి ప్రతి గ్రామం నుంచి భారీగా ప్రజలు తరలివచ్చి యువగళం పాదయాత్ర విజయవంతం చేయాలని గౌరు వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు, అభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, సీనియర్ నాయకుడు బిడుదూరి సీతారామిరెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, పంట రామచంద్రారెడ్డి, రాష్ట్ర సోషల్ మీడియా మహిళా అధికార ప్రతినిధి సుభద్రమ్మ, రాష్ట్ర మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మిదేవమ్మ, కత్తి శివారెడ్డి, నారాయణరెడ్డి, మైనార్టీ సెల్ సెక్రటరీ ఎస్‌ఏ ఫరూక్, జయప్రకాశ్‌రెడ్డి,



కంది నాగరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దామోదరం నాగేషులు, రాచమళ్ల శ్రీనివాసులు, ఐటీడీపీ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ బీవీఎన్ రాజు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో రైతులకు తీరని నష్టం



**గోనెగండ్ల మే 2 ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా రైతులకు తీరని నష్టం జరిగిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. మంగళవారం గాజులదిన్నె గ్రామం దగ్గర అకాలవర్షంకు మునగ తోటకు నష్టం కలిగింది. ఈ సందర్భంగా ఆ తోటను లోకేశ్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు నాగిరెడ్డి రైతుల గోడును వివరిస్తు ప్రకాశంజిల్లా నుంచి వలస వచ్చి ఐదు ఎకరాలు కౌలుకు తీసుకొని రూ.5లక్షలు పెట్టుబడి పెట్టి మునగ తోటను సాగు చేస్తే ఈదురు గాలులు, అకాల వర్షం కారణంగా చెట్లుపడిపోయాయి. పూత మొత్తం రాలిపోయిందని ఆయన తన ఆవేధన తెలిపారు. గత నాలుగేళ్లుగా పంట నష్ట పరహారం ఇవ్వలేదని అన్నారు. పరిహారం అందక పోతే వ్యవసాయం చేయడం కష్టతరంగా మారి పోతుందని అన్నారు. ఇందుకు స్పందించిన లోకేశ్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం రైతు వ్యతిరేఖ ప్రభుత్వం అన్నారు. సీఎం కు కనీసం సమీక్ష చేసే సమయం కూడా లేదని అని ఆయన ప్రశ్నించారు. ఈపాలనలో పురుగుల మందుల ధరలు విపరీతంగా పెరిగాయని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దునిద్ర వీడి రైతులను ఆదుకోవాలని కోరారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెట్టుబడి వ్యయం తగ్గించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మట్కా,బెట్టింగ్,పేకాటలు ఆడితే తాట తీస్తా

- అసాంఘిక శక్తులను అణిచి వేస్తా.. సమాచారం ఇవ్వండి...

గోప్యంగా ఉంచుతాం.. : కర్నూలు డిఎస్పీ కె. విజయ్ శేఖర్

**కోడుమూరు, మే 2, ప్రభాతవార్త :** మట్కా, బెట్టింగ్, పేకాటలు ఆడినా, ప్రొత్సహించినా తాట తీస్తానని కర్నూలు డిఎస్పీ కె. విజయశేఖర్ తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. మంగళవారం ఆయన కోడుమూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా డిఎస్పీ కోడమూరు సర్కిల్ పరిధిలోని స్టేషన్ల పనితీరు గురించి సిఐ శ్రీధర్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే సర్కిల్ పరిధిలో నమోదు అయిన వివధ కేసుల వివరాలపై ఆరా తీశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డిఎస్పీ మాట్లాడారు. కర్నూలు డివిజన్‌లో పూర్తి స్థాయిలో శాంతి భద్రతలను కాపాడేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, ఎక్కడైన అసాంఘిక కార్యకలాపాలను ప్రొత్సహించే వారు ఎంతటి వారైన సహించేది లేదన్నారు. ప్రజలకు ప్రశాంత వాతావర్ణం కల్పించడమే తన ధ్యేయమన్నారు. ధౌర్జాన్యాలు, బెదిరింపులు, ప్రజలను మోసగించే వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే అక్రమ మధ్యం, సారా అమ్మకాలు, సారా తయారి చేసే ప్రాంతాలపై ప్రత్యేక నిఘా వేసి వాటిని పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. కోడుమూరులో మట్కా , గుట్కా, పట్టణ శివారులో పేకాట స్థావరాలు ఏర్పాటు చేసుకొని పేకాటలను కొనసాగిస్తున్నట్లు తన దృష్టికి వచ్చినట్లు చెప్పారు. ఇలాంటి వాటిపై ఎవరైన నేరుగా తనకు సమాచారం ఇవ్వాలని, అలాంటి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు.



ప్రజలను ఇబ్బందులకు గురిచేసినా, బెదిరించినా, మరే ఇతర వాటి నుంచి అయినా వారికి నష్టం కల్పించే వారి గురించి నేరుగా పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేయండి, ఫిర్యాదు చేయడానికి మధ్య దలారులను ప్రమేయం లేకుండా నేరుగా పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేయండి వారికి తప్పకుండా న్యాయం చేస్తామని హామిచ్చారు.

# బాలుడిని కిడ్నాప్ చేసిన నిందితులు అరెస్టు

:-రూ.3 లక్షలకు బాలిడిని వెతికిస్తామన్న నిందితులు

:-ముగ్గురిని పట్టుకున్న రైల్వే పోలీసులు

:-బాలుడు సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగింత

:-పోలీసు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించిన ఎస్ఆర్‌పి



**మంత్రాలయం, మే 2, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తుంగభద్ర రైల్వే స్టేషన్‌లో గత మూడు రోజుల క్రితం ఏడు నెలల బాలుడు కిడ్నాప్ అయిన సంగతి పాఠకులకు తెలిసిందే. ఇందులో భాగంగా కేసు నమోదు చేసిన రైల్వే పోలీసులు మంగళవారం కిడ్నాప్‌కు పాల్పడిన నిందితులను అరెస్టు చేశారు. గుంతకల్ ఎస్ఆర్‌పి కె.చౌడేశ్వరి తెలిపిన వివరాల మేరకు కర్ణాటక రాష్ట్రం, రాయచూరు జిల్లా, ఆకుల బిచ్చాలి గ్రామానికి చెందిన షేక్ మహమ్మద్ మెహబూబ్ అనేవ్యక్తి 2011వ సం.నుండి 2015వ సంవత్సరం వరకు ఆకుల బిచ్చాలి గ్రామంలో ఉన్న మదరసాలో వార్డన్‌గా విధులు నిర్వహించేవాడు. ప్రస్తుతం రాయచూరు పట్టణంలో సొంత ఆటోతో పరోటాలు విక్రయిస్తూ, మ్యారేజ్ బ్రోకర్‌గా ఉన్నట్లు తెలిపారు. మదరసాలో వార్డన్‌గా ఉన్న సమయంలో మంత్రాలయంమండలం రాంపురం గ్రామానికి చెందిన మహమ్మద్ ముజిమిర్ అనేవ్యక్తి విద్యను అభ్యసిస్తున్నట్లు తెలిపారు. అక్కడే వారిద్దరికీ పరిచయం ఉంది. అదేవిధంగా రాయచూరు పట్టణానికి చెందిన మహమ్మద్ ఆఫ్జల్‌ఖాన్ అనేవ్యక్తి కూడా మదరసాలో విద్యను అభ్యసిస్తూ పరిచయం అయ్యాడు. చిప్పగిరి గ్రామానికి చెందిన వలిభాష అనేవ్యక్తికి వివాహం జరిగి పది సంవత్సరాలు గడిచినా సంతానం లేకపోవడంతో ఎలాగైనా మాకు పిల్లవాడిని వెతికి పెట్టండంటూ వీరి ముగ్గురినీ అడిగాడు. అయితే అందుకు సుమారు రూ.3 లక్షలు ఖర్చు అవుతుందంటూ వీరు తెలిపారు. ఎంతైనా పర్వాలేదు అని వలిభాష చెప్పడంతో వీరుముగ్గురు బాలిడిని వెతికే పనిలో పడ్డారు. అయితే వలిభాష మెహబూబ్ అనేవ్యక్తికి ఫిబ్రవరి 17,2023న రూ.60,000 18వ తారీఖున రూ.60,000 21వ తారీఖున రూ.40,000,9550333988 అనే ఫోన్‌పే నంబర్‌కు డబ్బులు పంపించాడు. ఇందులో భాగంగా ఇద్దరు గత మూడురోజుల క్రితం తుంగభద్ర పాత రైల్వేస్టేషన్‌లో నిద్రిస్తున్న వడ్డే ఆంజనేయుల దంపతుల ఏడు నెలల కుమారుడు అయిన రాము అనే బాలుడిని వేకువజాము సమయంలో స్కూటర్‌పై కిడ్నాప్ చేశారు. రైల్వే పోలీసులు ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకొని మూడు రోజుల్లోనే ఈ కేసును చేధించి బాలుడిని తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. ఈ కేసును త్వరితగతిన చేధించిన సిఐ నాగేష్‌బాబు, ఎస్ఐ రామస్వామి, గోపాల్ సిబ్బంది రాజశేఖర్, శివరాం, సాయి, హుసేన్, గాదిలింగ, గోపాల్‌ను ఎస్ఆర్‌పి ప్రత్యేకంగా అభిన ందించారు. ఈ సమావేశంలో డిఎస్‌పి అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి- సిఐ



**జూపాడుబంగ్లా, మే 2 , ప్రభాతవార్త :** పోలీస్‌స్టేషన్ పరిసరాలు అహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని నందికొట్కూరు రూరల్ సిఐ సుదాకరెడ్డి అన్నారు. జూపాడుబంగ్లా పోలీస్టేషన్‌ను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్‌లోని రికార్డులు, పరిసరాలను పరిశీలించి సిబ్బంది నిర్వహిస్తున్న విధులను తనిఖీ చేశారు. నిరుయోగంగా ఉన్న మరుగుదొడ్లను తక్షణమే ఉపయోగంలోకి తీసుకుని రావాలని ఆదేశించారు. వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను వానదారులకు అప్పగించాలని ఎస్ఐకి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ కు వచ్చే భాధితులకు తక్షణమే న్యాయం జరిగిలే క ృషిచేయాలని ఎస్ఐని ఆదేశించారు. అదే విధంగా ఎప్పుడికపుడు రికార్డులు అప్‌డేట్ చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ వెంకటసుబ్బయ్య, ఏఎస్ఐ, మేరీ, సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలోని రెండు గ్రామాల్లో రెండు గ్రామాల్లో పెద్దమ్మ అమ్మవారి దేవం

- గ్రామాల్లో పర్యటిస్తున్న పోలీసులు
- ట్రాఫిక్ సమస్యల పై ప్రత్యేక నిఘా
- ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టిబందోబస్తు చేసిన బనగానపల్లె ఇన్‌చార్జ్ సిఐ ప్రీతమ్‌రెడ్డి



**బనగానపల్లె, మే2, ప్రభాతవార్త:** మండలంలోని క్రిష్ణగిరి, పెద్దరాజుపాలెం గ్రామాలల్లో పెద్దమ్మ అమ్మవారి దేవరను మంగళవారం అర్థరాత్రి నిర్వహించడం జరుగుతుంది. ఈ మేరకు డోన్ డీఎస్పీ శ్రీనివాసులరెడ్డి ఆదేశాల మేరకు బనగానపల్లె ఇన్‌చార్జ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రీతమ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐలు వీరాంజనేయులు, నవీన్‌బాబు, నందివర్గం ఎస్ఐ రామాంజనేయరెడ్డి, అవుకు ఎస్ఐ జగదీశ్వరరెడ్డిలు గట్టిబందోబస్తు చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు క్రిష్ణగిరి, పెద్దరాజుపాలెం గ్రామాల్లో ఎస్ఐలు పర్యటించి శాంతిభద్రతల పై పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహించడం జరిగిందని సీఐ ప్రీతమ్‌రెడ్డి తెలిపారు. వాహనాలు నిలుపు ప్రాంతాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రజలు సహకరించాలని సీఐ కోరారు. మండలంలో మొదటిసారిగా ఒకే రోజు రెండు గ్రామాల్లో పెద్దమ్మ దేవరను నిర్వహించడంతో పోలీసులు మరింత పకడ్బందీ చర్యలు చేపట్టనున్నారు.

# ఫ్యాన్‌కు ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**ఉయ్యలవాడ,, మే 2, ప్రభాతవార్త:** ఉయ్యలవాడ మండలంలోని ఇంజేడు గ్రామంలో మంగళవారం పవన్‌కుమార్ (26) అనే వ్యక్తి ఇంట్లో మధ్యాహ్నం ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. గమనించిన కుటుంభ్యులు హుటాహుటిన ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. డాక్టర్లు పరిక్షించి అప్పటికే మృతిచెందినట్లు డాక్టర్లుపేర్కొన్నారు. ఈయన ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆయన బెల్దార్ పనిచేస్తు కుటుంబాన్ని పోషించేవాడు. చేడు వ్యసనాలకు బానిసై జీవితంపై విరక్తిచెంది ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. భార్య పద్మలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్‌కానిస్టేబుల్ సిద్దార్థ కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**మిడుతూరు, మే02, ప్రభాతవార్త ;** మండలంలోని బైరాపురం గ్రామానికి చెందిన షేక్ మహబూబ్‌బాషా అనే వ్యక్తి సుంకేసుల బాట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతిచెందారు. మృతుడు గౌండ పనిచేస్తూ జీవనం కొనసాగిస్తుండగా తన ద్విచక్ర వాహనంపై సరుకుల కోసం మిడుతూరుకు వచ్చి తిరుగు ప్రయాణంలో నంద్యాలకు వెళ్తున్న ఆర్టీసీ బస్సును వెనక నుంచి ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ సంఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మారుతిశంకర్ తెలిపారు.

## జాతరలో పాల్గొన్న భూమా కిశోర్‌రెడ్డి



**ఉయ్యలవాడ, మే 2, ప్రభాతవార్త:** ఉయ్యలవాడ మండలంలోని మాయలూరు గ్రామంలో జరుగుతున్న పెద్దమ్మ జాతర కార్యక్రమంలో భాగంగా మాయలూరు గ్రామానికిచెందిన కాకనూరు గురివిరెడ్డి, వెన్నపూస రామాంజనేయరెడ్డి వారి ఆహ్వానం మేరకు ఆళ్లగడ్డ బిజెపి ఇంచార్జీ భూమా కిశోరెడ్డి జాతర కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు.

## ఉపాధి కూలీ మృతి



**పాణ్యం, మే 2, ప్రభాతవార్త:** కొండజూటూరు గ్రామానికి చెందిన టోపీ సుధాకర్ (52) ఉపాధి పనులకెళ్లి మృతిచెందాడు. వివరాల మేరకు సుధాకర్ రోజులాగే ఉపాధి హామి పనికి వెళ్లారు. అయితే పనిచేస్తు ఒక్కసారిగా కుప్పకూలాడు. వెంటనే హుటాహుటిన నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే సుధాకర్ మృతిచెందిన డాక్టర్ల తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తెలు ఉన్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు.

## ఆదోని ఏఎస్పీగా అదిరాజ్‌సింగ్ రాణా బాధ్యతల స్వీకరణ

- సమస్య ఉంటే నేరుగా నా దృష్టికి తీసుకురండి ; ఏఎస్పీ



**ఆదోనిటౌన్, మే02, ప్రభాతవార్త ;** ఆదోని డివిజన్‌కు ఏఎస్పీగా అదిరాజ్‌సింగ్ రాణా మంగళారం పదవీ బాధ్యతలు చేపట్టారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఏఎస్పీగా పనిచేసిన ఆయన ఆదోని ఏఎస్పీగా బదిలీ అయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న డీయస్పీ వినోద్‌కుమార్ పులివెందులకు బదిలీ అయ్యారు. ముందుగా ఆదోని డీయస్పీ కార్యాలయంలో వేద పండితుడు ప్రత్యేక పూజలు నిర్వహించి ఏఎస్పీని ఆశీర్వదించారు. అనంతరం తాలూకా పోలీస్‌స్టేషన్, 2, 3వ పట్టణ పోలీస్‌స్టేషన్ సీఐలు మహేశ్వరరెడ్డి, శ్రీనివాసనాయక్, శ్రీరామ్, ఎస్ఐలు చంద్ర, ప్రహ్లాద్, మహేష్‌బాబు తదితరులు పూలబొకేలు అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ తాను 2018 సివిల్ సర్వీసెస్ బ్యాంకు చెందిన వాడినని చెప్పారు. అనంతపురంలోని డిస్టిక్ ట్రైనింగ్ ఉంటూ గే హౌస్‌లో పనిచేసి, అనంతరం రంపచోడవరం ఏఎస్పీగా పనిచేసినట్లు చెప్పారు. అక్కడి నుంచి ఆదోనికి బదిలీ కావడం జరిగిందన్నారు. తనది పంజాబ్ రాష్ట్రం చంఢీఘంర నగరమని, తన తండ్రి కమల్‌జీసింగ్‌రాణా వైద్యుడు అని, తల్లి కిరణ్‌రాణా గృహిణి అని చెప్పారు. పట్టణంలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా తనను నేరుగా కానీ, ఫోన్ ద్వారా గానీ తెలియజేయవచ్చన్నారు. ఎలాంటి అవాంఛనీయ కార్యకలాపాలైన మట్కా, పేకాట, జూదం ఎక్కడైనా జరుగుతున్నా తనకు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు.



## దొరపల్లిలో టిడిపికి వైకాపా 'రిటర్న్ గిఫ్ట్'

ఎన్నికలు ఏడాది వుండగా పుడుతున్న 'రాజకీయ వేడి'

నిన్న గౌరు సమక్షంలో టిడిపిలో చేరిన దొరపల్లి నేతలు

నేడు మంత్రి సమక్షంలో టిడిపినుంచి వైకాపా లోకి...



**డోన్, మే 2, ప్రభాతవార్త :** ఎన్నికలు ఏడాది వుండగానే డోన్ ప్రాంతంలో రాజకీయపార్టీలు వేడిని పుట్టిస్తున్నాయి. ఒక గ్రూప్‌ను పార్టీలోకి చేర్చుకున్నట్లు ప్రకటించిన మరుసటి దినమే అందుకు ప్రతికగా మరో పార్టీ ఆదే గ్రామంలో మరో గ్రూప్‌ను పార్టీలోకి చేర్చుకుంటూ మేరు చేస్తే...మేమేం చేయలేమా అన్నట్లు సై అంటే సై అన్న చందాన స్థానిక పార్టీ నేతలు వ్యవహరిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే... నిన్నటిదినం దొరపల్లి గ్రామానికి చెందిన వైకాపా నాయకులు జయన్నను డోన్ టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి దర్మారం సుబ్బారెడ్డి ఆద్వర్యంలో పార్టీ జిల్లా అద్యక్షులు గౌరు వెంకటరెడ్డి సమక్షంలో కర్నూలులో టిడిపి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దీనిని చాలెంజ్‌గా తీసుకున్న ఆగ్రామ వైకాపా నాయకులు చిరంజీవి ఏళ్ళ తరబడి తెలుగుదేశంపార్టీకి అండగా ఉన్న పలు కుటుంబాలను అక్కడినుంచి డోన్‌కు ర్యాలీగా తీసుకునివచ్చి మంత్రి బుగ్గన రాజారెడ్డి సమక్షంలో ఎంపిపి రాజశేఖర్‌రెడ్డి ఆద్వర్యంలో పార్టీ కండువాలను కప్పించి టిడిపికి ఇదే మా రిటర్న్ గిఫ్ట అంటూ ప్రతి సమాదానం చెప్పారు. గ్రామానికి చెందిన టిడిపి కుటుంబాలైన బోయిని క్రిష్ణయ్య, ఎరుకలి సుధాకర్, మౌలాలి, చాంద్‌బాషా, రసూల్, ఖాజా, కిరణ్‌కుమార్, బాష్యం వెంకటేశ్వర్లు, నాగరాజు, చాకలి నాగరాజు, యాదగిరి హరిశ్చంద్రుడు, చరణ్‌కుమార్, గందాల ఎల్లయ్య తదితర 25కుటుంబాలకు చెందినవారు వైకాపా కండువాలను స్వీకరించి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దొరపల్లినుంచి డోన్ పట్టణంలోని బుగ్గన స్వగృహంవరకు బైకులతో ర్యాలీ నిర్వహించి పెద్దపెట్టున బాణసంచా పేల్చుతూ చిందులు తొక్కారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ రామచంద్రుడు, పోస్ట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.